




# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

ఆ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల లేఖలతో శ్రీవారి దర్శనం...



CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 18 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 45/ పేజీలు : 8 / వెల : రూ.5/-


## నన్ను ఓడించేంత

# సీన్ లేదు..!!

- 2004, 2019లో ఓటమికి కారణాలు ఇవే..
- తన రాజకీయ జీవితంలో నన్నెవరూ ఓడించలేదు...
- గతంలో జరిగిన పరాజయాలకు తానే కారణమని స్పష్టం

2 లో



- “పని, పని అంటూ నేను పని చేశాను. కానీ, కొన్ని కీలకమైన విషయాల్లో సమన్వయం లోపించడమే ఓటమికి కారణం”
- ప్రజల కోసం నిరంతరం పని చేయడంలో ఎలాంటి రాజీపడను..
- రాజకీయంగా ఎదురైన ఓటములు తాను చేసిన పనులను కించపరిచేలా కాకుండా మరింత ముందుకు సాగేలా మార్పులే తెచ్చాయి
- ఎప్పటికీ ప్రజలతోనే ఉండాలి..వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- దీర్ఘకాలిక పరిష్కారాలపై దృష్టి పెడితే, ఓటమికి ఆస్కారం ఉండదు
- ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు

## పోలవరం ఎత్తును తగ్గించింది...

# జగన్ ప్రభుత్వమే..!!



### పోలవరం కోసం కేంద్రం రూ.17,860 కోట్లు చెల్లించింది

- ప్రాజెక్టు వల్ల 96,660 కుటుంబాలు ముంపునకు గురవుతున్నాయి
- నిర్వాసితులకు తొలి దశలో రూ.1,203 కోట్లు అందించాం
- ఇంకా 18,266 కుటుంబాలకు రూ.1340 కోట్లు చెల్లించాలి
- ఇప్పటివరకు 12,797 నిర్వాసితుల కుటుంబాలను తరలించాం
- ఇంకా 27,263 కుటుంబాలను తరలించాలి
- ఆగస్టు లోపు భూసేకరణ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం
- తొలి దశ ఆర్అండ్ఆర్‌ను 2026 జూన్ లోపు పూర్తి చేస్తాం
- పోలవరం ఎత్తును జగన్ హయాంలోనే రెండుగా విభజించారు
- పోలవరానికి 41.15 మీటర్ల ఎత్తు ప్రతిపాదన పెట్టింది వైకాపా ప్రభుత్వమే
- పోలవరం ఎత్తు ఎందుకు తగ్గించారో జగన్‌నే అడగాలి
- నిర్వాసితుల కాలనీల్లో ఒక్క ఇంటికీ ఆయన హయాంలో పునాది వేయలేదు
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

..2వ పేజీలో

**అమరావతి:** పోలవరం కోసం 2014 నుంచి ఇప్పటివరకు రూ.19,396 కోట్లు ఖర్చు చేసినట్లు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. “పోలవరం కోసం కేంద్రం రూ.17,860 కోట్లు చెల్లించింది. ప్రాజెక్టు వల్ల 96,660 కుటుంబాలు ముంపునకు గురవుతున్నాయి. నిర్వాసితులకు తొలి



దశలో రూ.1,203 కోట్లు అందించాం. ఇంకా 18,266 కుటుంబాలకు రూ.1340 కోట్లు చెల్లించాలి. ఇప్పటి వరకు 12,797 నిర్వాసితుల కుటుంబాలను తరలించాం. ఇంకా 27,263 కుటుంబాలను తరలించాలి. 75 నిర్వాసితుల కాలనీల్లో 49 నిర్మాణంలో ఉన్నాయి. ఆగస్టు లోపు భూసేకరణ పూర్తి

## అబద్ధాల పునాదుల మీద మేం

# ప్రభుత్వాన్ని నడపలేం

### తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం

- తొలి ఏడాదిలోనే ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం మరొకటి లేదు..
- రాష్ట్రంలో 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం
- రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది
- గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడింది..
- దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఇప్పటివరకూ కులగణన జరగలేదు
- సమాజానికి ఎక్స్ రే వంటి కులగణన దేశమంతా జరగాలని రాహుల్ గాంధీ చెప్పారు
- ఎస్సీల వర్గీకరణ కోసం 35 ఏళ్లుగా ఉద్యమం సాగుతోంది..
- దశాబ్దాలుగా నానుతున్న ఎస్సీ వర్గీకరణపై కూడా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాం
- గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడింది
- దుబారా ఖర్చులను తగ్గించుకుంటూ అప్పులు చెల్లిస్తున్నాం..
- ఒక్క ఇసుక విక్రయంలోనే రోజువారీ ఆదాయం రూ.3 కోట్లు పెరిగింది
- రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లలో 17 శాతం పెరుగుదల నమోదైంది
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- స్వయం ఉపాధిపైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి: డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

**హైదరాబాద్:** ‘రాజీవ్ యువ వికాసం’ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు పార్టీ నేతలతో కలిసి ఈ పథకాన్ని సీఎం ప్రారంభించారు. సీఎం మాట్లాడుతూ..





## వైకాపా హయాంలో ఉపాధి హామీ పనుల్లో

# రూ.250 కోట్ల అవినీతి

- మొత్తం రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు.. తమ దృష్టికి తెచ్చారు
- ఉపాధిహామీ కూలీలకు వేతనాల పెంపు అంశం.. కేంద్రం పరిధిలో ఉంటుంది
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

వైకాపా హయాంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతిని గుర్తించామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మొత్తం రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు.. తమ దృష్టికి తెచ్చారన్న పవన్.. దానిపై విచారణ సాగుతోందన్నారు. ఉపాధిహామీ కూలీలకు వేతనాల పెంపు అంశం.. కేంద్రం పరిధిలో ఉంటుందని అసెంబ్లీలో పవన్ ప్రకటించారు.

## ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ...


# ట్రాక్‌లో పెట్టాం

### 2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల జీడీపీకి చేరాలి

### నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్ అమలుపరిచే బాధ్యత ఎమ్మెల్యేలదే..

- దాని అమలుకు ఎమ్మెల్యేలకు పూర్తిగా సహకరిస్తాం...
- 2047 కల్లా రాష్ట్ర తలసరి ఆదాయం రూ.55 లక్షలు సాధించేలా
- విజన్ డాక్యుమెంట్ రూపొందించాం
- అప్పటికల్లా 2.4 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థకు ఏపీ చేరాలి
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధిరేటు సాధించాలి
- వికసిత్ భారత్-2047ను ప్రధాని మోదీ అమలు చేస్తున్నారు
- దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించుకోవాలి
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు విజన్ 2020 తీసుకొచ్చాం
- పేదరిక నిర్మూలన వంటి పది సూత్రాలను లక్ష్యంగా పెట్టుకున్నాం
- రంగాల వారీగా ఎప్పటికప్పుడు ప్రణాళికలు రూపొందిస్తున్నాం
- జిల్లాల వారీగా ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేస్తాం
- మారిన ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు చేస్తున్నాం
- రాళ్లసీమ ఎడారిగా మారిపోతుందని అనుకున్నారు
- రాయలసీమను రతనాలసీమగా మార్చడం ఖాయం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**అమరావతి :** 2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల జీడీపీకి చేరాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. శాసనసభలో స్వర్ణాంధ్ర విజన్ -2047 డాక్యుమెంట్‌పై లఘు చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. “నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్ అమలుపరిచే బాధ్యత ఎమ్మెల్యేలదే. దాని అమలుకు ఎమ్మెల్యేలకు పూర్తిగా సహకరిస్తాం. 2047 కల్లా రాష్ట్ర తలసరి ఆదాయం రూ.55 లక్షలు సాధించేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించాం. అప్పటికల్లా 2.4 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థకు ఏపీ చేరాలి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధిరేటు సాధించేలా లక్ష్యం పెట్టుకున్నాం. వికసిత్ భారత్-2047ను ప్రధాని మోదీ అమలు చేస్తున్నారు. ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్‌లో పెట్టగలిగాం. దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించుకోవాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు విజన్ 2020 తీసుకొచ్చాం. చెప్పిన దానికంటే ఎక్కువ ప్రయోజనమే ఉమ్మడి రాష్ట్రానికి కలిగింది. పేదరిక నిర్మూలన వంటి పది సూత్రాలను లక్ష్యంగా పెట్టుకున్నాం. రంగాల వారీగా ఎప్పటికప్పుడు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. జిల్లాల వారీగా ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేస్తాం. మారిన ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు చేస్తున్నాం. రాళ్లసీమ ఎడారిగా మారిపోతుందని అనుకున్నారు. రాయలసీమను రతనాలసీమగా మార్చడం ఖాయం” అని చంద్రబాబు అన్నారు.




సూర్య
అవినీతిపై సూర్య అస్త్రం వెలుగు
జాతీయ తెలుగు దినపత్రిక
మంగళవారం 18 మార్చి, 2025

# మళ్లీ మళ్లీ చెప్పను..! అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు డిప్యూటీ స్పీకర్ స్వీట్ వార్నింగ్

**ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సభ్యుల మొబైల్ ఫోన్ వినియోగంపై డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అసంతృప్తి వ్యక్తం చేశారు. సభా కార్యక్రమాల సమయంలో వ్యక్తిగత సంభాషణలు జరుపుకోవడం సరికాదని, అసెంబ్లీ గౌరవాన్ని కాపాడుకోవాలని సూచించారు. సభ్యులు సభ నియమాలను పాటించి, స్వీయ క్రమశిక్షణను పాటించాలని కోరారు. మళ్ళీ ఇలాంటి పరిస్థితి తలెత్తితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో మొబైల్ ఫోన్ల వినియోగంపై డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు అసంతృప్తి వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో కొంతమంది సభ్యులు సభలో కూర్చోనే ఫోన్లలో మాట్లాడటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ విధానాలపై చర్చించే అసెంబ్లీలో మొబైల్ ఫోన్లను ఉపయోగించుకుంటూ వ్యక్తిగత సంభాషణల్లో నిమగ్నమవుతుండటం తగదంటూ సభ్యులను సున్నితంగా హెచ్చరించారు. అసెంబ్లీ ప్రజాస్వామ్యానికి ఒక పవిత్ర వేదిక అని, ఇక్కడి గౌరవాన్ని అన్ని సందర్భాల్లో రక్షించాల్సిన బాధ్యత సభ్యులపై ఉందని డిప్యూటీ స్పీకర్ గుర్తు చేశారు. సభా కార్యకలాపాల సమయంలో సభ్యులు మొబైల్ ఫోన్లను వాడడం తగదని, అత్యవసరమైతే బయటకు వెళ్లి మాట్లాడాలని సూచించారు. సభ్యులు స్వీయ క్రమశిక్షణ పాటించి సభ గౌరవాన్ని



నిలబెట్టాలని సూచిస్తూ, అసెంబ్లీ నియమ నిబంధనలను గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీకి సంబంధం లేని విషయాలు చర్చించేందుకు సభలోనే ఫోన్ కాల్స్ చేయడం తగదని డిప్యూటీ స్పీకర్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా, సభలో జరుగుతున్న చర్చలను పట్టించుకోకుండా కొందరు నేరుగా ఫోన్‌లో మాట్లాడటం సబబు కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి సంబంధించిన నియమాలు, నిబంధనలపై అవగాహన కలిగి ఉండి, వాటిని పాటించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో మొబైల్ సిగ్నల్స్‌ను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన జామర్‌లపై కొన్ని వ్యాఖ్యలు చేసిన కొంతమంది సభ్యులపై కూడా డిప్యూటీ స్పీకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. "మనమే జామ్ చేసుకోకుండా జామర్‌లపై వంక పెట్టడం సరికాదు" అంటూ ఆయన చురకలంటించారు. సభ్యులు సభా నియమాలను గౌరవిస్తూ, తమ ప్రవర్తనతో అసెంబ్లీ గౌరవాన్ని నిలబెట్టాలని ఆయన సూచించారు. ఇలాంటి విజ్ఞప్తులు ఒకటి రెండు సార్లు మాత్రమే ఉంటాయని, మరోసారి ఇలాంటి పరిస్థితి కనిపిస్తే చర్యలు తప్పవని డిప్యూటీ స్పీకర్ హెచ్చరించారు. సభా నియమాలను ఉల్లంఘించి మొబైల్ ఫోన్లను అసెంబ్లీ హాలులో ఉపయోగించడం సబబు కాదని, సభ్యులు సముచిత ప్రవర్తన పాటించాలని ఆయన స్పష్టం చేశారు.

## పోలవరం ఎత్తును తగ్గించింది
# జగన్ ప్రభుత్వమే..!!

**(మొదటిపేజి తరువాయి)** చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. తొలి దశ ఆర్‌అండ్‌ఆర్‌ను 2026 జూన్ లోపు పూర్తి చేస్తాం. పోలవరం ఎత్తును జగన్ హయాంలోనే రెండుగా విభజించారు. పోలవరానికి 41.15 మీటర్ల ఎత్తు ప్రతిపాదన పెట్టింది వైకాపా ప్రభుత్వమే. పోలవరం ఎత్తు ఎందుకు తగ్గించారో జగన్‌నే అడగాలి. నిర్వాసితుల కాలనీల్లో ఒక్క ఇంటికీ ఆయన హయాంలో పునాది వేయలేదు" అని నిమ్మల రామానాయుడు అన్నారు

# పోసాని కృష్ణమురళికి మరో షాక్

### ఉద్యోగం పేరుతో రూ.9 లక్షలు కాజేశాడని టీడీపీ కార్యాలయంలో కంప్లైంట్

**టీడీపీ కేంద్ర కార్యాలయంలో పోసాని కృష్ణమురళిపై ఫిర్యాదు చేశారు. కర్నూలు జిల్లా కల్లూరు మండలం కల్లూరుకు చెందిన కె. సత్యనారాయణ శెట్టి సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చారు. పోసాని కృష్ణమురళీ, మహేశ్ అనే వ్యక్తులు వైసీపీ ప్రభుత్వం హయాంలో తనకు ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 9 లక్షలు తీసుకొని మోసం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.**

టీడీపీ కేంద్ర కార్యాలయంలో పోసాని కృష్ణమురళిపై ఫిర్యాదు చేశారు. కర్నూలు జిల్లా కల్లూరు మండలం కల్లూరుకు చెందిన కె. సత్యనారాయణ శెట్టి సోమవారం టీడీపీ కేంద్ర



కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చారు. పోసాని కృష్ణమురళీ, మహేశ్ అనే వ్యక్తులు వైసీపీ ప్రభుత్వం హయాంలో తనకు ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 9 లక్షలు తీసుకొని మోసం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై గచ్చిబౌలిలో కేసు పెట్టినా తనకు ఎటువంటి న్యాయం జరగలేదని చెప్పారు. డబ్బులు మోసపోవడంతో ఐదేళ్లనుండి తన ఫ్యామిలీ ఇంటికి కూడా రానివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరులో కూలి పనులు చేసుకుంటూ బ్రతుకుతున్నానని.. తనకు ఇప్పుడు చావే శరణ్యమని.. దయ చేసి తనకు రావాల్సిన డబ్బులను పోసాని నుండి ఇప్పించి న్యాయం చేయాలని నేతలు గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ లకు అర్జీ ఇచ్చి వాపోయాడు. కాగా, చంద్రబాబుతో పాటు లోకేష్, పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యల కేసులో..ఫిబ్రవరి 26న హైదరాబాద్‌లో పోసానిని అదుపులోకి తీసుకున్నారు రైల్వే కోడూరు పోలీసులు. ఇక అప్పటినుంచి పోసానికి బ్యాడ్‌టైమ్ స్టార్టయింది. రోజుకో కోర్టు..పూటకో పోలీస్ స్టేషన్ అన్నట్టుగా అతడి పరిస్థితి మారిపోయింది. అయితే ఎట్టకేలకు ఆదోని, విజయవాడ, రాజంపేట, నరసరావుపేట కేసుల్లో కోర్టులు బెయిల్ మంజూరు చేశాయి. దీంతో కర్నూలు జైలులో ఉన్న పోసాని విడుదలకు లైన్ క్లియరయింది. అయితే ఇంతలోనే పోసానిపై పీటీ వారెంట్ జారీ చేసింది..సీఐడీ. దీంతో పోసాని విడుదలకు బ్రేక్ పడింది.

## ఆ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల లేఖలతో
# శ్రీవారి దర్శనం...

### గుడ్ న్యూస్ చెప్పిన టిటిడి

**తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం అనుమతిపై టిటిడి క్లారిటీ ఇచ్చింది. గత కొన్ని రోజులుగా వివాదాస్పదంగా మారిన అంశంపై స్పష్టత ఇచ్చింది. ఈ నెల 14 న తెలంగాణ బిజెపి ఎంపీ రఘునందన్ రావు తిరుమలలో చేసిన కామెంట్స్ తో ఈ వ్యవహారం హాట్ టాపిక్ గా మారిపోవడంతో ఏపీ ప్రభుత్వం జోక్యం చేసుకుంది. ఈ మేరకు మార్చి 24 నుండి అమలు చేయాలని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనాన్ని టిటిడి కల్పించనుంది. ఈ విధానం**

తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం అనుమతిపై టిటిడి క్లారిటీ ఇచ్చింది. గత కొన్ని రోజులుగా వివాదాస్పదంగా మారిన అంశంపై స్పష్టత ఇచ్చింది. ఈ నెల




14 న తెలంగాణ బిజెపి ఎంపీ రఘునందన్ రావు తిరుమలలో చేసిన కామెంట్స్ తో ఈ వ్యవహారం హాట్ టాపిక్ గా మారిపోవడంతో ఏపీ ప్రభుత్వం జోక్యం చేసుకుంది. ఈ మేరకు మార్చి 24 నుండి అమలు చేయాలని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనాన్ని టిటిడి కల్పించనుంది. ఈ విధానం మార్చి 24 నుండి అమల్లోకి రానున్నట్లు ప్రకటన జారీ చేసింది. ఇందులో భాగంగా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించి తెలంగాణ ప్రజా ప్రతినిధుల నుండి సిఫార్సు లేఖలను ఆది, సోమ, వారాల్లో మాత్రమే స్వీకరించడం జరుగుతుంది. అదేవిధంగా రూ. 300 దర్శనం టికెట్లకు సంబంధించి సిఫార్సు లేఖలను బుధ, గురు వారాలలో మాత్రమే స్వీకరించడం జరుగుతుంది. రూ 300 ల శ్రీవారి శీఘ్రదర్శనం ఏ రోజు కారోజు దర్శనం కల్పించనుంది. ఒకరికి ఒక సిఫార్సు లేఖను మాత్రమే ఆరు మందికి మించకుండా స్వీకరించడం జరుగుతుందని పేర్కొంది. ఇప్పటివరకు సోమవారం విఐపి బ్రేక్ దర్శనానికి గాను ఆదివారం ఏపీ ప్రజా ప్రతినిధుల నుండి స్వీకరిస్తున్న సిఫార్సు లేఖలు ఇకపై శనివారం నాడు లేఖలు తీసుకుని ఆదివారం దర్శనం చేసుకునేలా స్వీకరించబడతాయని పేర్కొంది. తిరుమలలో అందుబాటులో ఉన్న వసతి సౌకర్యాలను, ఇతర భక్తుల దర్శన సమయాలను దృష్టిలో ఉంచుకుని సుదీర్ఘంగా చర్చించాక పలు అంశాలను పరిగణలోకి తీసుకున్న అనంతరమే ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు టీటీడీ ప్రకటన చేసింది. ఈ మార్పులను భక్తులు దృష్టిలో ఉంచుకొని టీటీడీకి సహకరించాలని కోరుతోంది.

## నన్ను ఓడించేంత...
# సీన్ లేదు..!!

- 2004, 2019లో ఓటమికి కారణాలు ఇవే..
- తన రాజకీయ జీవితంలో నన్నెవరూ ఓడించలేదని,
- గతంలో జరిగిన పరాజయాలకు తానే కారణమని స్పష్టం
- "పని, పని అంటూ నేను పని చేశాను. కానీ, కొన్ని కీలకమైన విషయాల్లో
- సమన్వయం లోపించడమే ఓటమికి కారణం"
- ప్రజల కోసం నిరంతరం పని చేయడంలో ఎలాంటి రాజీపడను..
- రాజకీయంగా ఎదురైన ఓటములు తాను చేసిన పనులను కించపరిచేలా
- కాకుండా మరింత ముందుకు సాగేలా మార్పులే తెచ్చాయి
- ఎప్పటికీ ప్రజలతోనే ఉండాలి..వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- దీర్ఘకాలిక పరిష్కారాలపై దృష్టి పెడితే, ఓటమికి ఆస్కారం ఉండదు
- ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు

**ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు తన రాజకీయ జీవితం, గత ఓటములు, భవిష్యత్తు దృష్టిని వివరించారు. 2004, 2019 ఎన్నికల్లో ఓటమికి తన పనితీరును కారణంగా చెప్పుకొచ్చారు. తెలుగువారి ప్రతిభ, రాష్ట్ర అభివృద్ధిపై ఆయన నమ్మకం వ్యక్తం చేస్తూ, 2047 నాటికి తెలుగు జాతి ప్రపంచంలో నెంబర్ 1 స్థానంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ జీవితంలో నన్నెవరూ ఓడించలేదని, గతంలో జరిగిన పరాజయాలకు తానే కారణమని స్పష్టం చేశారు. 2004, 2019 ఎన్నికల్లో పార్టీకి ఎదురైన ఓటమికి తన పద్ధతులు, పనితీరు, ఎమ్మెల్యేలతో సమన్వయం లేకపోవడమే ప్రధాన కారణమని వెల్లడించారు. "పని, పని అంటూ నేను పని చేశాను. కానీ, కొన్ని కీలకమైన విషయాల్లో సమన్వయం లోపించడమే ఓటమికి కారణం" అని సీఎం చంద్రబాబు అన్నారు. ఆయన మాట్లాడుతూ.. తన విధానాలపైనే పూర్తి నమ్మకం ఉందని, ప్రజల కోసం నిరంతరం పని చేయడంలో ఎలాంటి రాజీపడనని,



రాజకీయంగా ఎదురైన ఓటములు తాను చేసిన పనులను కించపరిచేలా కాకుండా మరింత ముందుకు సాగేలా మార్పులే తెచ్చాయని అన్నారు. "ఎప్పటికీ ప్రజలతోనే ఉండాలి. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలి. కానీ, దీర్ఘకాలిక పరిష్కారాలపై దృష్టి పెడితే, ఓటమికి ఆస్కారం ఉండదు" అని చంద్రబాబు పేర్కొన్నారు. తన హయాంలో అమలు చేసిన పలు సంస్కరణలు రాష్ట్ర అభివృద్ధికి కొత్త మార్గాన్ని చూపాయని, ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పులు, ఐటీ రంగంలో చేసిన విప్లవాత్మక ప్రగతి గురించి ఆయన ప్రస్తావించారు. "గతంలో మనం తీసుకొచ్చిన సంస్కరణలు ప్రపంచానికి మార్గదర్శకంగా మారాయి. తెలుగువారి ప్రతిభను గ్లోబల్ స్థాయిలో చాటిచెప్పేలా చేశాయి" అని అన్నారు. ప్రపంచంలోని ఏ అభివృద్ధి చెందిన ప్రాంతానికి వెళ్లి గట్టిగా తెలుగులో మాట్లాడితే పెద్ద సంఖ్యలో తెలుగువారు అక్కడ చేరుకుంటారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజలు ప్రపంచవ్యాప్తంగా తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారని, ఇది తాను తీసుకొచ్చిన సంస్కరణల ఫలితమేనని అన్నారు. "మనమందరం కలిసికట్టుగా పనిచేస్తే ప్రపంచంలోనే నెంబర్ 1 స్థానాన్ని సాధించగలం" అని అన్నారు. సీఎం చంద్రబాబు తన ప్రసంగంలో మరో ఆసక్తికర విషయం వెల్లడించారు. ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం భారతీయులదే అయితే వారిలో 33 శాతం మంది తెలుగువారేనని తెలిపారు. ఈ గణాంకాలు తెలుగువారి ప్రతిభను ప్రపంచానికి చాటుతాయని, భవిష్యత్తులో ఈ సంఖ్య మరింత పెరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. "మన ప్రతిభ, మన కృషితో 2047 నాటికి తెలుగు జాతి ప్రపంచంలోనే నెంబర్ 1 స్థానంలో నిలుస్తుంది" అని సీఎం ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తెలుగు జాతి ప్రాభవం మరింతగా పెరుగుతుందని, ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారు తమ గౌరవాన్ని నిలబెట్టుకుంటారని చంద్రబాబు నాయుడు విశ్వాసం వ్యక్తం చేశారు. "2047 నాటికి మనం జూరిష్ వంటి ప్రపంచ ఆర్థిక రాజధానులను అధిగమించి, గ్లోబల్ లీడర్ గా అవతరిస్తాం" అని ఆయన అన్నారు. తెలుగువారు ప్రపంచంలో ఒక వెలుగు వెలగాలని, అందుకు ప్రభుత్వం తన వంతు కృషి చేస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు తన ప్రసంగంలో ప్రజలతో కలిసి పని చేయడమే విజయానికి మార్గమని అన్నారు. "ప్రతి సమస్యకు తాత్కాలిక పరిష్కారం చూపడమే కాకుండా, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలి. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జాప్యం లేకుండా ముందుకు సాగాలి" అని తెలిపారు. తన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని, భవిష్యత్తులో మరిన్ని సంస్కరణలు తీసుకువచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.

# అబద్ధాల పునాదుల మీద మేం ప్రభుత్వాన్ని నడపలేం

**(మొదటిపేజి తరువాయి)** తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని సీఎం అన్నారు. తొలి ఏడాదిలోనే ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రంలో 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. త్వరలోనే స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న 65 లక్షల మంది మహిళలకు 1.20 కోట్ల నాణ్యమైన చీరలు పంపిణీ చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడింది..**

"దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఇప్పటివరకూ కులగణన జరగలేదు. సమాజానికి ఎక్స్ రే వంటి కులగణన దేశమంతా జరగాలని రాహుల్ గాంధీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ.. అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టాం. ఎస్సీల వర్గీకరణ కోసం 35 ఏళ్లుగా ఉద్యమం సాగుతోంది. దశాబ్దాలుగా నానుతున్న ఎస్సీ వర్గీకరణపై కూడా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాం. అబద్ధాల పునాదుల మీద మేము ప్రభుత్వాన్ని నడపలేం. గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడింది. దుబారా ఖర్చులను తగ్గించుకుంటూ అప్పులు చెల్లిస్తున్నాం. ఒక్క ఇసుక విక్రయంలోనే రోజువారీ ఆదాయం రూ.3 కోట్లు పెరిగింది. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లలో 17 శాతం పెరుగుదల నమోదైంది. ధరల పెరుగుదలను నియంత్రించడంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉంది.

**మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తేనే.. పట్టు ఉన్నట్టా?..** నాకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తేనే..



పట్టు ఉన్నట్టా? అధికారులను తొలగించి, బదిలీలు చేస్తేనే పాలనపై పట్టు సాధించినట్లు అవుతుందా? ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని మా ఎమ్మెల్యేలకు.. అసలైన అర్హులకు పథకాలు తప్పకుండా వర్తింపజేయాలని అధికారులకు చెబుతున్నాను. అన్నింటినీ సవ్యంగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లడమే నా విధానం. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగించడమే మా లక్ష్యం" అని సీఎం అన్నారు.

**స్వయం ఉపాధిపైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి: డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. "ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూనే స్వయం ఉపాధి కల్పించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. యువ వికాసం పథకాన్ని ఉపయోగించుకొని యువత ఉపాధి కల్పించుకోవాలి. ఉద్యోగాలు లభించక గ్రామీణ యువత ఇబ్బందులు ఎదుర్కొంటోంది. యువ వికాసం పథకాన్ని గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలి. ఏడాది వ్యవధిలోనే గ్రూప్-1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు కూడా ఇచ్చాం. రాష్ట్రంలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వాలని ధర్నాలు జరిగే రోజులొచ్చాయి. యువతకు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కల్పనతో పాటు స్వయం ఉపాధిపైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది" అని భట్టి అన్నారు.

**'రాజీవ్ యువ వికాసం' .. ఎవరి కోసం.. ఎందుకు?..**


'రాజీవ్ యువ వికాసం' పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయనుంది. యువ వికాసానికి ఇవాల్టి నుంచి ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 6 నుంచి మే 30 వరకు లబ్ధిదారుల ఎంపిక, యూనిట్ల కేటాయింపు ప్రక్రియ ఉంటుంది.

కేటగిరి-1 కింద రూ.లక్ష వరకు రుణం.. 80 శాతం రాయితీ.. కేటగిరీ-2 కింద రూ.2 లక్షల వరకు సాయం.. 70 శాతం రాయితీ... కేటగిరీ-3 కింద రూ.3 లక్షల వరకు సాయం.. 60 శాతం రాయితీ ఇవ్వనుంది.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై
# మంత్రి లోకేష్ క్లారిటీ..

**ఫీజు రీయింబర్స్ మెంట్ ద్వారా పేద విద్యార్థులకు ఆర్థికసాయంపై మండలిలో వైసీపీ సభ్యుల ప్రశ్నలకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి సమాధానం ఇచ్చారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విషయంలో వైసీపీ అవాస్తవాలు ప్రచారం చేస్తుందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు.**

**అమరావతి :** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై వాస్తవాలను వినే పరిస్థితిలో వైసీపీ లేదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్ మెంట్ ద్వారా పేద విద్యార్థులకు ఆర్థికసాయంపై మండలిలో వైసీపీ సభ్యుల ప్రశ్నలకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి సమాధానం ఇచ్చారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విషయంలో వైసీపీ అవాస్తవాలు



ప్రచారం చేస్తుండటంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కలుగచేసుకుని వైసీపీ సభ్యుల ఆరోపణలు తిప్పికొట్టారు. మంత్రి మాట్లాడుతూ.. విద్యారంగంపై శాసనమండలిలో చర్చ జరిగితే వైసీపీ సభ్యులు ఎందుకు బయటకు వెళ్లారు? ఈ విషయాలన్నీ ఆ రోజు చెప్పాం. మీరెందుకు బాయ్ కాట్ చేశారు? ఆ రోజు జరిగిన చర్చలో ఫీజు రీయింబర్స్ మెంట్ పై చాలా స్పష్టంగా చెప్పాం. వినకుండా, చదవకుండా మళ్లీ ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. నోట్ పంపిస్తాను.. ఒకసారి చదవాలి. మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి వాస్తవాలు చెబుతుంటే దానిని కూడా ఓర్చుకోలేక పోతున్నారు. వైసీపీ హయాంలో రూ.4,200 కోట్లు బకాయిలు పెట్టారు. అవునో, కాదో చెప్పాలి. వివరాలు పంపిస్తాం. స్కూల్ ఫీజు రీయింబర్స్ మెంట్, పీజీ ఫీజు రీయింబర్స్ మెంట్ వివరాలన్నీ అందులో ఉన్నాయి. 2019లో ఆనాటి ప్రభుత్వం పెట్టిన బకాయిలను 16 నెలల తర్వాత వైసీపీ ప్రభుత్వం చెల్లించింది. కూటమి ప్రభుత్వం వచ్చి 10 నెలలే అయింది. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు కచ్చితంగా చెల్లిస్తాం. హౌస్ సాక్షిగా హామీ ఇచ్చాం. చర్చలో వైసీపీ సభ్యులు లేకపోతే నేనేం చేయగలను. బీఏసీలో విద్యారంగంపై చర్చ కావాలని అడిగితే ఒప్పుకున్నాం. కానీ ఆ చర్చకు వైసీపీనే లేదు. వాస్తవాలు వినడానికి సిద్ధంగా లేరు. ప్రభుత్వం ఇచ్చిన వివరాలు పూర్తిగా చదవాలని మంత్రి లోకేష్ సూచించారు. విద్యార్థుల జీవితాలతో వైసీపీ ప్రభుత్వం చెలగాటమాడిందని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ధ్వజమెత్తారు. వసతి దీవెన ఏనాడు సక్రమంగా చెల్లించలేదని మండిపడ్డారు.

## వేసవి లో ప్రజలకు నీటి సమస్య
# రాకుండా చూసుకోండి

**రాయదుర్గం మార్చి 17 సూర్య న్యూస్** మున్సిపల్ చైర్ పర్సన్ ఛాంబర్ నందు వేసవికాలం నందు నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్టాండ్ బై



మోటార్లను స్టాండ్ బై ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఇకముందు నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డి ఇ.రవి ప్రకాష్ నాయుడుని మున్సిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళు శిల్ప సూచించారు. ఇకపై వార్డులలో సక్రమంగా నీటిని వదలాలని తెలిపారు. మరియు అన్ని వార్డులలో కొన్నిచోట్ల వీధి దీపాలు వెలగడం లేదని కౌన్సిలర్లు ఫిర్యాదు చేస్తున్నారు. వెలగని వీధి దీపాలను తొలగించి మరమ్మత్తులు చేసిన వీధి దీపాలను వెంటనే వేసి కౌన్సిలర్లకు తెలపాలని సూచించారు.

## విద్యుత్ ఉద్యోగుల సంక్షేమానికి
# అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

**బీటీపీయస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న**

**మణుగూరు మార్చి17 సూర్య న్యూస్:** విద్యుత్ ఉద్యోగుల సంక్షేమానికి భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ యాజమాన్యం అధిక ప్రాధాన్యత ఇస్తుందని బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్




బి.బిచ్చన్న పేర్కొన్నారు. కార్మికులు కూడా వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ అధిక విద్యుత్పత్తికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. టి ఎస్ పి ఈ యూ (తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్)–1535 వార్షికోత్సవం సందర్భంగా ఆ యూనియన్ రీజినల్ అధ్యక్షుడు వి.ప్రసాద్ అధ్యక్షతన బీటీపీయస్ లో సోమవారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ప్రసంగించారు. కార్మికులు క్రమశిక్షణ అంకితభావంతో పని చేస్తూ కర్మాగారానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. 1998 వ సంవత్సరంలో కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయడం వెనుక టి ఎస్ పి ఈ యూ –1535 కృషి ఎంతో ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రీజినల్ ప్రధాన కార్యదర్శి ఆర్. రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ లు యం.రాజమనోహర్, ఎస్. డి. రఫీ, టీ అనిల్ కుమార్, స్టేట్ కమిటీ సభ్యులు ఏ. వెంకటేశ్వర్లు, జార్జ్, నాయకులు పుల్లారావు, జి.రవికుమార్, వీరబాబు వింజమూరు మురళి చిక్కా వెంకటరమణ, ఆర్. రవిచంద్ర, మహిళా నాయకురాలు జానీ బేగం, ఈశ్వరి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ విభాగంలో విధులు ఎంతో
# బాధ్యతాయుత మైనవి

**ఏరియా పర్సనల్ డిపార్ట్ మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం**

**మణుగూరు మార్చి 17 సూర్య న్యూస్:** ఏరియా పర్సనల్ డిపార్ట్ మెంట్ లకు సంబందించిన సంక్షేమ అధికారులు, పి.ఓ.ఏ లు ఆయా డిపార్ట్ మెంట్ ల మినిస్ట్రియల్




స్టాఫ్ తో జనరల్ మేనేజర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం డీజీఎం పర్సనల్ ఎస్. రమేష్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం పర్సనల్ ముందుగా 2020, 2021,2022,2023 అండ్ 2024 సం ॥ లలో గైర్ హాజరు అయిన కార్మికుల చార్జిషీట్ ఎంక్వైరీ ప్రక్రియ సమీక్షించారు. అనంతరం ఇతర కారణాల వల్ల చార్జిషీట్ పొందిన ఉద్యోగుల ఎంక్వైరీ స్టేటస్ ను సంబందిత సిబ్బందిని అడిగి తెలుసుకున్న అనంతరం మాట్లాడుతూ.. సంక్షేమ విభాగం విధులు ఎంతో బాధ్యతాయుత మైనవనిఅన్నారు. ముఖ్యంగా 31.12.2024 వరకు పికేఓసి, కేపియూజి, ఎంఎన్‌జిఓసి, కేసిహెచ్‌పి, ఏరియా వర్క్ షాప్ అండ్ ఏరియా హాస్పిటల్, ఇతర విభాగాలకు సంబందించిన కారుణ్య నియామకాల/ మాజీ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి సకాలంలో క్లెయిమ్స్ పూర్తి చేయాలని సూచించారు. ఉద్యోగుల పదవి విరమణ బెనెఫిట్స్, సి.ఎం.పి.ఎఫ్, పెన్షన్, గ్రాట్యుటీ, అదే విధంగా హేచ్.బి.ఏల్.ఐ.ఆర్.ఎస్/ సిపిఆర్ఎంఎస్ క్లైమ్స్ కొరకు సంబంధిత ఉద్యోగుల నుంచి తగిన డాక్యుమెంట్స్ తీసుకొని వాటిని సకాలములో క్లియర్ చేయాలన్నారు. కోర్ట్ కేసుల పురోగతి వివరాలు వెబ్సైట్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. సింగరేణి ఉద్యోగుల మరియు కాంట్రాక్ట్ ఉద్యోగుల కార్పొరేట్ సాలరీ అకౌంట్ ఓపెనింగ్ వివరాలు ఎప్పటికప్పు అడిగి తెలుసు కోవాలన్నారు. ప్రతి నెల 5వ తేదీ లోపు గైర్హాజరు ఉద్యోగులకు ఉద్యోగం విలువ తెలిసి వచ్చేల కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కల్పించాలి. క్వార్టర్స్ నియామకం, పీనల్ రెంట్, హెచ్ఆర్ఏ, క్వార్టర్స్ ఎప్పటికప్పుడు డీజిటలైజేషన్ చేయాలని సూచనలిస్తూ అర్హత గల పెన్షన్ హోల్డర్స్ యొక్క రీవైజిడ్ పిపిఓ ఇష్యూ చేయడానికి సంబందిత పత్రాల సేకరణ వివరాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. క్యాడర్ స్కీమ్ ప్రోమోషన్స్ స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. సిఎంపిఎఫ్ పోర్టల్, ఉద్యోగ పర్సనల్ వివరములతో కూడిన ఎంప్లాయి పర్సనల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ పోర్టల్ వినియోగించుటకు ఉద్యోగులలో అవగాహన పెంపోదించాలని సూచించారు. మాజీ ఉద్యోగులు సిపిఆర్ఎంఎస్, పెన్షన్ రినివల్ కొరకు మీసేవ సెంటర్ లో రినివల్ చేసుకోవాలని తెలియజేశారు.విఐపిస/ వివిఐపి ద్వారా వచ్చిన దరఖాస్తులను సంబందిత వెబ్ సైట్ లో వెంటనే అప్ లోడ్ చేయాలని సూచించారు. పర్సనల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, డిప్యూటీ పర్సనల్ మేనేజర్, సీనియర్ పర్సనల్ అధికారులు సంక్షేమ అధికారులు, మినిస్ట్రియల్ సిబ్బంది మరింత నిబద్ధతతో పని చేస్తూ పారదర్శకంగా తమ వంతు సేవలు అందించాలి అని తెలియజేశారు. ఈ సమావేశంలో డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్, సీనియర్ పిఓలు సింగు శ్రీనివాస్, వి రామేశ్వర రావు, ఓంకార్ బాపు, మేనేజ్మెంట్ ట్రైనీ( పర్సనల్) ఎస్ చంద్రకిరణ్, అరుణ్ తేజ, వంశీ కృష్ణ, డిప్యూటీ సూపరింటెండెంట్ పి.లక్ష్మణ్ రావు, మధు, రాంచందర్, ఎం. నరసింహ రావు, ఓసి–4 పిఏ ఎండి షాబుద్దీన్, అన్నీ విభాగాల మినిస్ట్రియల్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## రజిని ట్రస్ట్ రక్త బంధం ట్రస్ట్ వ్యవస్థాపకులు...
# కన్నా వెంకటేష్ డొక్కా సీతమ్మ జాతీయ పురస్కారం

**ధర్మవరం మార్చి 17 సూర్య న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన రజినీ ట్రస్ట్ వ్యవస్థాపకులు








కన్నా వెంకటేష్ మాట్లాడుతూ పొన్నూరు కిరాణా అసోసియేషన్ కళ్యాణ మండపం నందు ఆదివారం మన పొన్నూరు బ్లడ్ అసోసియేషన్ 9వ వార్షికోత్సవం సందర్భంగా మన పొన్నూరు బ్లడ్ అసోసియేషన్ చైర్మన్ టి ఉమా శంకర్ ప్రముఖ కవి రచయిత రంగు శెట్టి రమేష్ ఉద్యోగ రాజకీయ విశ్లేషకులు చందు సాంబశివరావు స్థానిక నాయకులు పార్వతి నాయుడుచేతుల మీదగా డొక్కా సీతమ్మ జాతీయ పురస్కారాలను అందుకోవటం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కన్నా వెంకటేష్ మాట్లాడుతూ డొక్కా సీతమ్మ జాతీయ పురస్కారాల అవార్డు నన్ను ఎంపిక చేసిన మన పొన్నూరు బ్లడ్ అసోసియేషన్ చైర్మన్ తిరుమల శెట్టి ఉమాశంకర్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ అవార్డు రావడానికి ముఖ్య కారణం నిరంతరం తాను 5 సంవత్సరాల నుంచి ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు వచ్చిందని తెలిపారు. తనకు అవార్డు రావటం వలన మరింత బాధ్యతలు పెరిగిందని జాతీయ పురస్కారం రజనీ ట్రస్ట్ సభ్యులు రక్తబంధం ట్రస్ట్ సభ్యులు మా మిత్రులు శ్రేయోభిలాషులందరికీ అంకితం చేయడం జరుగుతుంది అని ఆనందం వ్యక్తం చేశారు ఐదు సంవత్సరాలుగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ ఎంతో మంది తలసేమియా చిన్నారులకు రక్తదానం చేస్తూ నిరుపేద నిత్యవసర సరుకులు అత్యవసర సమయంలో ఆర్థిక సాయం అనేక సేవా కార్యక్రమాల్ని నిర్వహిస్తూ ఆకలితో ఉన్న అభాగ్యులకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది. ఈ అవార్డు అందుకున్న కన్నా వెంకటేష్ పలువురు అభినందించారు.

## రాయదుర్గం పట్టణంలో నూతనంగా ఏర్పాటైన
# పల్లవి డాక్యుమెంట్ అండ్ వర్క్స్

**రాయదుర్గం మార్చి 17 సూర్య న్యూస్** ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరిన రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు తనయుడు కాలువ భరత్, టిడిపి పట్టణ



అధ్యక్షులు పసుపులేటి నాగరాజు గారు సీపీఐ తాలూక కార్యదర్శి నాగార్జున గారు వీరు మాట్లాడుతూ ప్రజలకు భూ క్రయ విక్రయాలు చేపట్టడంలో అగ్రిమెంటు రిజిస్ట్రేషన్ పత్రాలు తయారు చేయడం ఈ స్టాంప్ పేపర్లు మరియు స్టాంప్ వర్క్స్ అగ్రిమెంట్ పత్రాలు అమ్మకం మ్యారేజ్ రిజిస్ట్రేషన్ మార్టిగేజస్ తదితర సదుపాయాలు ప్రజలకు చేరువలో ఉండటానికి ప్రజలకు అన్నీ విధాలుగా సహాయపడడానికి పల్లవి డాక్యుమెంట్ అండ్ వర్క్స్ కార్యాలయం ప్రారంభించడం జరిగింది. పట్టణ మండల ప్రజలు ఉపయోగించుకోవాలని వీరు కోరడం జరిగింది అనంతరం కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం అనంతరం వీరిని పల్లవి డాక్యుమెంట్ కార్యాలయం వారు రవి శాలువాలతో సత్కరించారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అంజి, నర్సింహులు, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్టులో సింగరేణి పాఠశాల విద్యార్థులు ప్రతిభ

**మణుగూరు మార్చి 17 సూర్య న్యూస్:** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల టెన్త్ క్లాస్ విద్యార్థులకు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్




ఎం సత్య ప్రకాష్ ఆధ్వర్యంలో సోమవారం మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఆ టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయిలో సింగరేణి పాఠశాల పివి కాలనీ విద్యార్థి డి సాయినాథ్ ప్రథమ స్థానం, ఎం భాను ప్రసాద్ ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సత్య ప్రకాష్, అడ్వైజర్ గాజుల రమేష్, సెక్రెటరీ మీరా హుస్సేన్, ఇంగ్లీష్ లెక్చరర్ మాట్లాడుతూ ఈ నెల 21 నుండి జరిగే వార్షిక పరీక్షలలో ప్రశ్నలకు జవాబులు ఎలా రాయాలి, ప్రజెంటేషన్ ఎలా ఉండాలి, ఎంతసేపు చదవాలి, అనే విషయాలపై చక్కటి అవగాహన కల్పించారు. భవిష్యత్తులో తమకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని దానిలో చక్కగా రాణించాలని ఉన్నత స్థానాలకు ఎదగడానికి తగిన కృషి చేయాలని సూచించారు. టాలెంట్ టెస్ట్ లో ప్రథమ, ద్వితీయ స్థానాన్ని గెలుచుకున్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న విద్యార్థులందరికీ ఎగ్జామినేషన్ ప్యాడ్స్ అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఆర్ కళ్యాణి సీనియర్ ఉపాధ్యాయులు ఎం కృష్ణ బాబు, బి. సరిత కె. రాజసింహ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మానవత ఆద్వర్యంలో పేషెంట్‌కు..
# 36 వేల రూపాయల ఆర్థిక సాయం

**తాళ్ళపూడి మార్చి 27 సూర్య న్యూస్ :** ఇటీవల జరిగిన రోడ్ ప్రమాదంలో బైక్ ఢీకొని రాజమండ్రి డెల్టా హాస్పిటల్ ఐసీయు లో వెంటిలేటర్ పై వైద్యం పొందుతున్న చిడిపి



గ్రామస్థుడు షేక్ పీర్ సాహెబ్ కు మెడిసిన్, వైద్య ఖర్చులకు మానవత సేవా సంస్థ, ఐవైఎం సంస్థ సంయుక్తంగా 36 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడమైనదని మానవత అధ్యక్షుడు అంకెం సురేష్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమానికి మానవత సంస్థ తరపున 6 వేలు, కవల శ్రీనివాస్ 5 వేలు, అంకెం సురేష్ 500, గంధం మునేశ్వరరావు 500, ప్రత్తిపాటి అబేద్నెగో 500, తాళ్లపూడి ఐవైఎం సంస్థ 16 వేలు, ఏ ఎస్ ఓ జోడాల వెంకటేశ్వరరావు సేకరించిన 7,500 కలిపి మొత్తంగా 36 వేల రూపాయలను పేషెంట్ కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. కుల మతాలకు అతీతంగా సంస్థ తరపున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు పీర్ సాహెబ్ త్వరగా కోలుకుని ఇంటికి తిరిగి రావాలని ఆశించారు పేషెంట్ కు రోజుకు లక్ష రూపాయల వరకు ఖర్చవుతుందని మానవతావాదులు ముందుకొచ్చి ఆదుకోవాలని పిలుపునిచ్చారు మనకు తెలియని వారు కష్టాల్లో ఉన్నప్పుడు వారిని ఆదుకోవడమే మానవత్వం అని హితవు పలికారు పీర్ సాహెబ్ ఆరోగ్యం కోసం సాయం అందించుటకు మాతో చేయి కలిపిన ప్రతి ఒక్కరికీ మానవత అద్యక్షుడు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మానవత సేవా సంస్థ సభ్యులు, IYM సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మొదలైన పదవ తరగతి పరీక్షలు

**పులివెందుల మార్చి 17సూర్య న్యూస్:** సంవత్సరమంతా పడ్డ కష్టానికి ఫలితం అతి తొందరలో రాబోతుందన్న సంతోషం ఒకవైపు ప్రశ్నాపత్రం తమకు అనుకూలంగా



ఉంటుందో లేదో అన్న ఆత్రుత మరోవైపు ఉదయాన్నే తమ ఇష్టదైవాన్ని ప్రార్థించుకొని తల్లిదండ్రుల దీవెనలతో ఉపాధ్యాయుల ఆశీస్సులతో బయలుదేరిన పదవ తరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్ష కేంద్రాల్లోకి అడుగుపెట్టారు. పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సందడి నెలకొంది. ప్రస్తుత పోటీ ప్రపంచం లో అత్యధిక మార్కులతో తమ పిల్లలు ఉత్తీర్ణత చెందాలన్న భావనలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఉన్నారు. పదవ తరగతి పరీక్షలు మొదలైన వేళ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వారి వారి విద్యార్థులను పరీక్షా కేంద్రాలలో వదిలి శుభాకాంక్షలు తెలియజేసి బయటకి వస్తున్నారు. ఏది ఏమైనా ఉదయం 9: 30 గంటలకు ప్రారంభమై 12: 45 గంటల వరకు ఈ పరీక్షలు కొనసాగనున్నాయి. ఇందుకోసం విద్యాశాఖ అధికారులు అన్ని వసతులను కల్పించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

# ఏపీ నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**జిల్లా ఏ ఓ అలెగ్జాండర్ కు వినతి పత్రం అందజేసిన ఏ ఐ వై ఎఫ్ నాయకులు**

**రాయదుర్గం మార్చి17 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగుల సమస్య పరిష్కరించాలని సోమవారం అఖిలభారత యువజన సమాఖ్య గా ( ఏఐవైఎఫ్ ) కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం అనంతపురం ఏ ఓ అలెగ్జాండర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రేష్ మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిరుద్యోగులు ఎన్డీఏ నూతన ప్రభుత్వంపై నమ్మకంతో ఎన్నికల అనంతరం నిరుద్యోగులు ఓట్లు వేసి గెలిపించి ఖాళీలు భర్తీ చేస్తారని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నవారికి తొమ్మిది నెలలు అవుతున్న పూర్తి నిరాశని చవి చూశారన్నారు. ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగలు దశాబ్దాల కాలంగా విద్యని అభ్యసించి పట్టభద్రులు అయిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూస్తూ నిరంతరం పుస్తకాలతో కుస్తీ పడుతూ వేలాది రూపాయల కోచింగ్ సెంటర్ కి వెచ్చిస్తూ ప్రభుత్వ ఉద్యోగుల నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. 20 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని స్వయంగా ప్రభుత్వమే తమ ఎన్నికల ప్రచారంలో చెప్పారని నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇస్తారని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. 18 క్యాబినెట్ సమావేశలు అయినప్పటికీ క్యాబినెట్ సమావేశాలు చర్చించకపోవడం సిగ్గుచేటు అన్నారు. నిరుద్యోగులకు భృతి అంశం మీద చర్చకు వస్తుందని భావించిన నిరుద్యోగులు




చాలా నిరాశకు గురయ్యారున్నారు. నిరుద్యోగ సమస్యల్లో అందులో ముఖ్యమైన అంశం నిరుద్యోగులకు ప్రతి నెల 3000 నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. అనంతపురం డీఎస్సీ 25వేలతో ప్రకటించి ఎస్జీటీ పోస్టులు 180 నుంచి 1000 కి పెంచేలా చూస్తారండి ఇప్పటి వరకు ఉన్న ఖాళీలు కూడా భర్తీ చేయని పరిస్థితి. రోస్టర్ విధానం వల్ల గ్రూప్ టు విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. వెంటనే జీవో నెంబర్ 77ను రద్దుచేసి గ్రూప్ 2 ఉద్యోగాలను పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నమన్నారు..జీవో నెంబర్ 107, 108 రద్దు చేసి వైద్య విద్యను అర్హులైన మరియు సామాజిక అణగారిన వర్గాల విద్యార్థులందరికీ వైద్య విద్యను అభ్యసించడానికి అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ , టీచింగ్ మరియు నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ అవసరం ఉందన్నారు.జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలని, మూతబడ్డ 4,500 ప్రాథమిక పాఠశాలలను పునఃప్రారంభించాలన్నారు. గతంలో మూతపడ్డ 4,500 పాఠశాలలను పున ప్రారం చేసి అనంతరం మెగా డీఎస్సీ నిర్వహించాలని, ప్రతి మండల కేంద్రంలో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చలర్ పోస్టులను భర్తీ చేయాలనీ తదితర డిమాండ్లతో ఉన్నతాధికారులకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు కార్యదర్శులు దేవా, ధనుంజయ్, జిల్లా కోశాధికారి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు రాంబాబు నాగయ్య, అభి తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి సొంత ఇంటి కల నెరవేరాలి

**సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్**

**జగ్గయ్యపేట మార్చి17 సూర్యన్యూస్ :** పేదవాడి సొంత ఇంటి కల సాకారం కావాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ ఆకాంక్షించారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ



జగ్గయ్యపేట నియోజకవర్గం, పట్టణ సమితుల ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మంత్రి వర్గం సమావేశంలో తీర్మానం చేసి, జీవో విడుదల చేసిందని, దాని ప్రకారం ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ అర్జీలను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీపీఐ జిల్లా కార్యదర్శి దో నేపూడి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి పక్షాన ఎఱ్ఱ జెండా పోరాడుతూనే ఉంటుందని అన్నారు. ఇనాం భూముల్లో ఉన్న వారికి పట్టాలు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేసారు. కూటమి ప్రభుత్వం కమ్యూనిస్టుల పోరాటం వల్లనే గతంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వటం జరిగిందని తెలిపారు. జగ్గయ్యపేట తహశీల్దార్ కార్యాలయం ముందు ప్రజలతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అర్హులైన ఇండ్ల స్థలాల లబ్దిదారులతో అర్జీలను అందించామని అన్నారు. సుమారు వెయ్యి మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొని అర్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చుండూరు సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప, నియోజకవర్గ కార్యదర్శి ఆంబోజి శివాజి, పట్టణ కార్యదర్శి జూనె బోయిన శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వం తప్పని సరిగా గూడు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠం శివప్రసాద్, సీపీఐ ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి పోతుపాకవెంకటేశ్వర్లు, పట్టణ సహాయ కార్యదర్శులు మాశెట్టి రమేష్ బాబు, అసదుల్లా, ఎన్టీఆర్ జిల్లా ఏఐవై ఎఫ్ అధ్యక్షులు కరిసే మధు, వత్సవాయి మండల సిపిఐ కార్యదర్శి జానీ, నాయకులు మెటికల శ్రీనివాసరావు, భోగ్యం నాగులు, ఎంద్రపల్లి భాను, మహిళలు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో...

# పదో తరగతి పరీక్షలు

**గంట ముందు గానే పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు**

**క్షుణ్ణంగా తనిఖీ చేసి కేంద్రంలోకి పంపించిన సిబ్బంది**

**ఆత్రేయపురం మార్చి 17 సూర్య న్యూస్ :** పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. సోమవారం తొలి రోజు పరీక్ష కావడంతో విద్యార్థులతో పాటు



వెంట తల్లి తండ్రులు పిల్లల్ని తీసుకొని పరీక్ష కేంద్రాలకు వచ్చారు. తొలిరోజు కావడంతో పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.30 గంటలకే విద్యార్థులు కేంద్రాలకు చేరుకున్నారు. 9 గంటలకు విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి పంపించారు. ఎటువంటి ఎలాక్ట్రానికి పరికరాలు లోపలికి అనుమతించలేదు. విద్యార్థులు తోటి విద్యార్థులు, తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పదో తరగతి పరీక్షలు మండలంలో ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. మొదటి రోజు పరీక్షలకు 99.29%హాజరు కాగా సోమవారం ప్రారంభమైన ఎస్.ఎస్.సి. పరీక్షలకు 567 మంది రెగ్యులర్ విద్యార్థులలో 563 మంది విద్యార్థులు హాజరయ్యారని , నలుగురు విద్యార్థులు గైర్హాజరైనారని మండల విద్యాశాఖాధికారులు వరప్రసాద్, పాచ్ఛా సాహెబ్ అన్నారు. జి.ప ఉన్నత పాఠశాల, ర్యాలీ సెంటర్లో 229 మందికి 227 మంది, మహాత్మా గాంధీ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల సెంటర్లలో 194 మందికి 194 మంది, జి.ప ఉన్నత పాఠశాల, పేరవరం సెంటర్లో 144 మందికి 142 విద్యార్థులు హాజరయ్యారని వారన్నారు. కాగా, గత సంవత్సరం పరీక్ష తప్పిన నలుగురు విద్యార్థులకు నలుగురు ఈరోజు పరీక్షలకు హాజరైనారని వారన్నారు. అలాగే పరీక్ష కేంద్రంలో ఎటువంటి ఇబ్బందులు పడకుండా వసతులు కల్పించమన్నారు.

## ఆర్జీఎం ఎక్స్పో 2025 కార్యక్రమాన్ని...

# ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల టౌన్ మార్చి 17సూర్య న్యూస్** నంద్యాల స్థానిక ఆర్జీఎం ఇంజనీరింగ్ కాలేజీ నందు నిర్వహించిన ఆర్జీఎం ఎక్స్పో 2025 కార్యక్రమాన్ని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన




కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆర్జీఎం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత మిద్దె శాంతి రాముడు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యాన్ని బయటకు తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయో గపడతా యన్నారు అనంతరం విద్యార్థులు నూతనంగా ఏర్పాటుచేసిన వివిధ స్టాళ్లను వారు పరిశీలించారు అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీఎం కాలేజీ ఎండి మిద్దె రఘురాం డైరెక్టర్ అశోక్ ప్రిన్సిపల్ మరియు విద్యార్థిని విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్ క్రికెట్ స్టేడియంలో అత్యాధునిక పిచ్ రోలర్ ప్రారంభించిన

# జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్

**కడప మార్చి 17 సూర్య న్యూస్:** నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయం సమీపంలోని పోలీస్ క్రికెట్ స్టేడియం లో అత్యాధునిక పిచ్ రోలర్ ను జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్, ఐ.పి.ఎస్



సోమవారం ప్రారంభించారు. ప్రస్తుతమున్న పిచ్ ను క్రికెట్ టోర్నమెంట్ లకు అనుకూలంగా తీర్చిదిద్దే ప్రక్రియ లో భాగంగా రోలర్ ను తెప్పించారు. రోలర్ కు జిల్లా ఎస్.పి పూజ నిర్వహించి స్వయంగా డ్రైవ్ చేసి పరిశీలించారు. వర్షానికి గ్రౌండ్ తడవకుండా ఉంచేందుకు వీలుగా ఏర్పాటు చేసిన వాటర్ ప్రూఫ్ గ్రౌండ్ షీట్ ను జిల్లా ఎస్.పి, పరిశీలించారు. నిరంతరం విధుల్లో ఉండే పోలీస్ సిబ్బంది క్రీడల ద్వారా నూతనోత్తేజం పొందవచ్చని, స్టేడియం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది కానివారైన ఇతరులు కూడా స్టేడియం ను అద్దె ప్రాతిపదికన ఉపయోగించుకోవచ్చని, వివరాలకు 9121100641 లేదా 9000144343 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య, ఆర్.ఐ లు టైటస్, ఆనంద్, వీరేష్, శ్రీశైల రెడ్డి, శివరాముడు సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం కార్యాలయం నుండి వచ్చిన....

# అర్జీల పరిష్కారంలో జాప్యం చేయకూడదు

**రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారం పూర్తి కావాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు మార్చి 17సూర్య న్యూస్ :** సిఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీల పరిష్కారంలో జాప్యం చేయకూడదని, పెండింగ్ లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పత్తికొండ ఆర్డీఓకు సంబంధించి 10, సబ్ కలెక్టర్ ఆదోని కి సంబంధించి 16, కర్నూలు ఆర్డీఓకు సంబంధించి 15, డిఎస్ఓకు సంబంధించి 3, ఎడి సర్వే కు సంబంధించి 2, డీఆర్డిఎ పిడి కు సంబంధించి 2, జిల్లా పరిషత్ సీఈఓ, డిఎంహెచ్ఓ, డి పి ఓ, గిరిజన సంక్షేమ శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్,, జిల్లా రిజిస్ట్రార్, హౌసింగ్ పిడి లకు సంబంధించి ఒక్కొక్క దరఖాస్తు పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే వీటిని పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..రెవెన్యూ శాఖ లో ఎక్కువగా పెండింగ్ ఉన్నాయని, పరిష్కారంపై శ్రద్ధ చూపాలని, జాప్యం చేయకూడదని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, ఆర్డీవో లను ఆదేశించారు..ఈ అంశంపై సంబంధిత అధికారులతో మాట్లాడి, వేగంగా పరిష్కరించే విధంగా దృష్టి సారించాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారం పూర్తి కావాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు..రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలకు సంబంధించి కృష్ణగిరి తహసిల్దార్ వద్ద 43, కర్నూలు ఆర్డీఓ వద్ద 37, పత్తికొండ ఆర్డిఓ వద్ద 12, మద్దికెర తహసిల్దార్ వద్ద 11, ఓర్వకల్లు తహసిల్దార్ వద్ద 9 అర్జీలు పెండింగ్ లో






ఉన్నాయని, అలాగే మిగిలిన మండలాల్లో కూడా సింగిల్ డిజిట్ లో పెండింగ్ ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహశీల్దార్లను ఆదేశించారు... సచివాలయాల ద్వారా నిర్వహించే పనులను వేగవంతంగా పూర్తి చేయాలి.. సచివాలయాల ద్వారా నిర్వహించే పనులను పెండింగ్ లేకుండా వేగవంతంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ లను ఆదేశించారు..మండల స్పెషల్ ఆఫీసర్లు మండలాలకు వెళ్లి, ఆధార్ వెరిఫికేషన్ తదితర కార్యక్రమాలకు సంబంధించి ఆయా మండలాల్లో, సెక్రటేరియట్ వారీగా పెండింగ్ లో ఉన్న వివరాలపై సమీక్షించి సాయంత్రం లోపు నివేదిక అందచేయాలని ఇవ్వాలని కలెక్టర్ మండల స్పెషల్ ఆఫీసర్ లను ఆదేశించారు... ఆధార్ వెరిఫికేషన్ కు సంబంధించి 3 వేల 700 పెండింగ్ లో ఉన్నాయని, ఏ సెక్రటేరియట్ నుండి పెండింగ్ ఉన్నాయో చూసి, వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. పెద్దకడబూరు, కోసిగి, కౌతాళం, తుగ్గలి, సి. బెళగల్, హొళగుంద మండలాలు చాలా వెనుకబడి ఉన్నాయన్నారు.. ఈ అంశాలపై 90 రోజుల నుండి సమీక్ష నిర్వహిస్తున్నామని, అయినప్పటికీ కొన్ని మండలాలు వెనుకబడి ఉండడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..సచివాలయం వారీగా సమీక్షించి, మూడు నెలల్లో పురోగతి చూపకపోతే, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు... మండల స్పెషల్ ఆఫీసర్ లు తరచు మండలాలకు వెళ్లి, సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జడ్పీ సీఈవో, డీపీఓ కూడా ఈ అంశంపై సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బికె.వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బిల్లులు తగ్గించండి

**స్మార్ట్ మీటర్లు రద్దుచేసి పాత మీటర్లు ఇవ్వాలి**

**విద్యుత్ ఏఈ వినతి పత్రం సమర్పించిన చిరు వ్యాపారులు సిపిఎం నాయకులు**


**ఆళ్లగడ్డ మార్చి 17 సూర్య న్యూస్:** పట్టణంలో జీవన ఉపాధి కోసం వెల్డింగ్ షాపులు వాటర్ ప్లాంట్ లు పిండి మిషన్లు చిన్నపాటి ఫ్లోర్ మిల్ ఐస్ ఫ్యాక్టరీ చిన్నపాటి వ్యాపారాలు చేసుకొని



జీవిస్తున్న వ్యాపారులు ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల తమ కరెంట్ బిల్లులు వేల రూపాయల్లో పెరుగుతున్నాయని వాటిని తగ్గించాలని కోరుతూ ఏడి లేనందు వల్ల ఏఈ.కృష్ణయ్య కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి రామచంద్రుడు మరియు హుస్సేన్ మియా ఫ్లోర్ మిల్ వీరబ్రహ్మేంద్ర వెల్డింగ్ వర్క్స్ హనీ బ్రదర్స్ ఎస్ఎంయూ షాప్ ఐస్ ఫిల్టర్ వాటర్ యాజమాన్లు మాట్లాడుతూ గతంలో తమ షాపులకు కేవలం 6000 నుండి 7వేల బిల్లులు వచ్చే రెండు నెలల క్రితం స్మార్ట్ మీటర్ బిగించడం వల్ల రెట్టింపు బిల్లులు వచ్చాయని అందువల్ల తమ కరెంట్ బిల్లులను వెంటనే రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లు తీసేసి పాత మీటర్ల బిగించాలని కోరారు అలాగే ఆళ్లగడ్డ పట్టణంలో ఒక వెల్డింగ్ షాప్ కు గతంలో 6000 వస్తే మార్చి నెలలో 36,183 రూపాయిలు వచ్చిందని ఒక ఫ్లోర్ మిల్క్ గతంలో 10000 వస్తే నేడు 175 82రూపాయలు వచ్చిందని ఒక రిటైల్ ఆయిల్ షాపుకు గతంలో 1700 వచ్చేదని నేడు 19993 వచ్చిందని ఐస్ ఫ్యాక్టరీ గతంలో 10000 వచ్చేది ప్రస్తుతం 20,000 వచ్చిందని ఫిల్టర్ వాటర్ ప్లాంట్ కు గతంలో 12000 వచ్చేదని నేడు 32000 వచ్చాయని వివిధ రకాల షాపుల యాజమాన్యాలు అధికారుల ముందు తమ ఆవేదన వెల్లడించారు కావున విద్యుత్ అధికారులు వెంటనే తమ బిల్లులు తగ్గించాలని స్మార్ట్ మీటర్లు తీసివేయాలని పాత మీటర్లే బిగించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఏఇ మాట్లాడుతూ సమస్యని ఉన్నంత స్థాయి అధికారులు దృష్టికి తీసుకెళ్తామని తద్వారా సమస్య కోసం కృషి చేస్తామని పరిష్కారం కోసం వెతుకుతామని చెప్పారు.

# అకడమిక్ రికార్డుల తనిఖీ

**రాయదుర్గం మార్చి 17 సూర్య న్యూస్** స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలో ఉన్నత విద్యాశాఖ ఆదేశాలనుసరించి ఇద్దరు అకడమిక్ ఆడిటర్స్ అయ్యన్న అర్థశాస్త్ర అధ్యాపకులు ప్రభుత్వ డిగ్రీ




కళాశాల ఉరవకొండ మరియు సూర్యనాగిరెడ్డి భౌతిక శాస్త్ర అధ్యాపకులు యస్. వి. జి. యమ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గం , కళాశాలను సందర్శించి కళాశాలలోని అన్ని విభాగాలలో విద్యా సంవత్సర నిర్వహణకు అవసరమైన రికార్డులన్నింటినీ తనిఖీ చేయడం జరిగింది. ప్రతి రికార్డును పరిశీలన చేస్తూ అవసరమైన సూచనలు ఇస్తూ ఆడిట్ నిర్వహించడమైనది. అనంతరం కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో ఇంటరాక్ట్ అవుతూ కళాశాలలో ఉన్న సౌకర్యాల గురించి డిజిటల్ తరగతులు, వర్చువల్ తరగతులు గురించి అడిగి తెలుసుకున్నారు. తర్వాత ప్రిన్సిపల్ ఛాంబర్ యందు ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ రఘురామ మూర్తి గారి సారథ్యంలో ఎగ్జిట్ మీట్ ఏర్పాటు చేసి అధ్యాపక బృందానికి అవసరమైన సూచనలు చేశారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన...

# జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

**కాకినాడ బ్యూరో /జగ్గంపేటమార్చి 17సూర్య న్యూస్** జగ్గంపేట మండలం సీతానగరం గ్రామంలో దేవి ఫిషరీష్ సహకారంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. అనంతరం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు ఆత్మకూరి





వెంకటకృష్ణ కృష్ణవేణి దంపతులు 46వ వివాహ వార్షికోత్సవంలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ సీతానగరం గ్రామంలో ప్రజల దాహార్తి తీర్చడానికి దేవి ఫిషరీష్ యాజమాన్యం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ఈ సందర్భంగా యజమాని వీర్రాజు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని వారు ముమ్ముందు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో దేవి ఫిషరీష్ ఆకాష్, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, అడపా భరత్, కన్నబాబు, దేవరపల్లి మూర్తి, జగ్గంపేట పంచాయతీ కార్యదర్శి శివ, బొద్దిరెడ్ల సుబ్బారావు, బద్ది సురేష్, కోడూరి సత్యనారాయణ, ముత్యాల సత్యనారాయణ, కాకర్ల కృష్ణాజి, తాతినేని నాగేశ్వరరావు, ఈర్పిన శ్రీను, గూడపాటి సత్యనారాయణ, కుదప మురళీకృష్ణ సీతానగరం గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## మదీనా మజీద్ కమిటీ మరియు మదీనావెల్ఫేర్ కమిటీ ముతవల్లి నాగూర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**ధర్మవరం మార్చి 17 సూర్య న్యూస్ :** పట్టణంలో 34 వ వార్డు రాజేందర్ నగర్ లో నివాసం ఉంటున్న మంగళ లక్ష్మీనారాయణ. అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న మదీనా మజీద్ కమిటీ మరియు మదీనావెల్ఫేర్ కమిటీ ముతవల్లి. నాగూర్ హుస్సేన్ ఆధ్వర్యంలో 10,000/- వేల



రూపాయలు ఆర్థిక సహాయం చేయడంజరిగింది. ఈ కార్యక్రమంలోమదీనా మజీద్ ముత్తవల్లి నాగూర్ హుస్సేన్, ఎన్.అల్తాఫ్, అయూబ్ ఖాన్, టింకర్ ఖాజ, సలీంఖాన్. అబ్దుల్ అజీజ్, ఇలాహి చాంద్ భాష, అమీర్ ఖాన్, ఈనాయతుల్లా, షేక్షావలి, ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత తొలి అంతరిక్ష యాత్రికురాలు కల్పనా చావ్లా జయంతి

**తాళ్ళపూడి మార్చి 17 సూర్య న్యూస్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాగోలపల్లిలో సోమవారం భారత దేశ తొలి అంతరిక్ష యాత్రికురాలు కల్పనా చావ్లా జయంతి నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు తెలియజేసారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కల్పన చిత్ర పటం వద్ద విదార్థులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యా యుడు దుర్గారావు చావ్లా గురించి విద్యార్థులకు వివరించారు కల్పన హర్యానా రాష్ట్రంలో ఒక పంజాబీ కుటుంబంలో 1961 మార్చ్ 17న జన్మించారు ఈమెను ఇంట్లో అందరూ మెంటూ అని పిలిచే వారు తండ్రి సాధారణ వ్యాపారి పేదరికం నుండే ఆయన పైకి ఎదిగారు తండ్రి ప్రభావం కల్పనపై చాలా ఎక్కువ ఆడపిల్ల ఐనా జీవితంలో ఏదో ఒకటి సాధించాలనే ఈమె పట్టుదలకు ఆయనే ప్రేరణ పిల్లలందరూ కామిక్ కథలు చదువుతూ, బార్బీ బొమ్మల్లా అలంకరించుకొనే వయసులో ఆమె తెల్లవారు ఝామునే స్కూలుకు వెళ్లి డ్రాయింగ్ క్లాస్ రూములో



విమానం బొమ్మలు గీసేది. తన కలలు నిజం చేసుకోవడంలో సోదరుని ప్రోత్సాహం చాలా ఉంది పంజాబ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏరో నాటికల్ ఇంజనీరింగ్ చేశారు అమెరికా వెళ్లి టెక్సాస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎం ఎస్ సి పట్టా పొందారు అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసాలో వైస్ ప్రెసిడెంట్ హోదాలో ఉద్యోగంలో చేరారు 1997 నవంబర్ 19 నుండి డిసెంబర్ 5 వరకు కొలంబియా అంతరిక్ష నౌకలో ప్రయాణించి అంతరిక్షంలో ప్రయాణించిన తొలి భారతీయ మహిళగా ప్రసిద్ధికెక్కారు తిరుగు ప్రయాణంలో భూమిని చేరడానికి 16 నిముషాల ముందు 2023 ఫిబ్రవరి 1న కొలంబియా అంతరిక్ష నౌక పేలిపోయి మరణించారు కల్పన మొత్తంగా 31రోజుల 14 గంటల 54 నిమిషాలు అంతరిక్షంలో గడిపారు అనేక పురస్కారాలు పొందారు నాసా ఒక కంప్యూటర్ ని కల్పనకు అంకితమిచ్చింది అని అన్నారు విద్యార్థులు ఏరో నాటికల్ ఇంజినీరింగ్ పట్ల మక్కువ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి మరియమ్మ, పేరెంట్స్ కమిటీ సభ్యురాలు సునీత ఆయా కుమారి, మ. భో.కార్మికురాలు వరలక్ష్మి, విదార్థులు ఉన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## 10వ తరగతివిద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన
# చింతలపూడి సబ్ ఇన్స్పెక్టర్ కుటుంబరావు

**చింతలపూడి మార్చి 17 సూర్య న్యూస్:** జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చింతలపూడి మండలంలో 10,వ తరగతి పరీక్షలు సోమవారం నుంచి



ప్రారంభం కానున్నాయని, చింతలపూడి సబ్ ఇన్స్పెక్టర్ ఎం. కుటుంబరావు తెలిపారు. పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందు కేంద్రాలకు చేరుకునే విధంగా ఉండాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని చెప్పారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోను లు అనుమతించరన్నారు. విద్యార్థులు జేబులు ఎక్కువగా గల, లేదా ఎక్కువ డిజైన్లు గల దుస్తులను ధరించకపోవడం ఉత్తమమన్నారు పరీక్షా కేంద్రాల వద్ద 200 మీటర్ల పరిధిలో జిరాక్స్ షాపులను మూసివేయాలన్నారు.

## స్వర మాధురి గ్రూప్ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న
# తపన ఫౌండేషన్ చైర్మన్ గారపాటి చౌదరి

**ప్రతి ఒక్కరికీ దైవ భీతి ఉండాలి:తపన ఫౌండేషన్ చైర్మన్ గారపాటి చౌదరి**

**చింతలపూడి మార్చి 17 సూర్య న్యూస్** నేటి ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరికీ దైవ భీతి ఉండాలని తపన ఫౌండేషన్ చైర్మన్ గారపాటి సీతారామ చౌదరి అన్నారు.



చింతలపూడి లో స్వరమాధురి గ్రూప్ సమ్మేళన కార్యక్రమంలో తపన ఫౌండేషన్ చైర్మన్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి అతిథిగా పాల్గొన్నారు. స్వరమాధురి గ్రూప్, వ్యవస్థాపకులు ఉమామహేశ్వరరావు, కోఆర్డినేటర్ సుగంధం రాంబాబు మాట్లాడుతూ స్వరమాధురి గ్రూపులో 600 మంది సభ్యులు ఉన్నారని నేటి ఆధునిక విజయ్ సమాజంలో దైవ ఆధ్యాత్మిక భావం తగ్గుతుందని అందులో భాగంగా ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావం, దైవభక్తి కల్పించాలని ఉద్దేశంతో స్వరమాధురి గ్రూపును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్వర మాధురి గ్రూప్ సమ్మేళనం వికేయం ఫంక్షన్ హాల్ లో సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు తపన ఫౌండేషన్ చైర్మన్,రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి మీదగా బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రూపు అధ్యక్షులు ముల్లంగి విలాస కుమారి ఉపాధ్యక్షులు ఆకు లలిత, సలహాదారు బే తిన కవిత , కె .నాగేంద్ర ,ఆకుల పురుషోత్తం, , వాసు,గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పునీత్ రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన
# రాయదుర్గం ఈడిగ సంఘం

**రాయదుర్గం మార్చి 17 సూర్య న్యూస్ :** పట్టణంలోని ఈడిగ సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ సినీ నటుడు, సేవా గుణం కలిగిన మహానుభావుడు పునీత్ రాజ్ కుమార్




జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్ మరియు ఫ్రూట్స్ పంపిణీ చేయగా, అలాగే అన్న క్యాంటీన్‌లో 300 మందికి ఉచిత అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈడిగ సంఘం నాయకులు మాట్లాడుతూ, "పునీత్ రాజ్ కుమార్ లాంటి గొప్ప వ్యక్తి ఈ లోకంలో లేకపోవడం బాధాకరమని. ఆయన జీవితకాలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని. ఆయన చూపిన మార్గంలో నడవాలని నిర్ణయించుకున్నామని అందుకే రాయదుర్గం పట్టణంలో ఈ సేవా కార్యక్రమాలను ప్రారంభించామని పేర్కొన్నారు."అలాగే, భవిష్యత్తులో పునీత్ రాజ్ కుమార్ పేరిట ఓ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈడిగ సంఘం అధ్యక్షుడు కేబీ అశోక్, మర్రి స్వామి, గంగాధర, ఈడిగ మారుతి, అంజి,సిద్ధప్ప, నీలకంఠ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపురంలో డయేరియా కలకలం
# ప్రజలను హడలెత్తిస్తుంది

**గోపాలపురం మార్చి 17 సూర్యన్యూస్:** ఉష్ణోగ్రతతీవ్రత ఎక్కువగా ఉండడంతో వాతావరణ మార్పులు వలన డయేరియా కేసులు నమోదు అవుతున్నాయని డిఎం%డ%



హెచ్ ఓ. కె వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం మండలంలోని సామాజి ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. డి %డ% ఎంహెచ్ఓ కే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.గడిచిన మూడు రోజులుగా గోపాలపురం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డయేరియా పేషెంట్లుకు. ఉష్ణోగ్రత తీవ్రత, మరోపక్క వాతావరణం లో అనుకోని మార్పులు సంబవించడం తో ప్రజలలో డయేరియా కేసులు నమోదు అవుతున్నాయని, ఎక్కువగా ఎండల్లో ఉండవద్దని వైద్యులు సూచించారు.ఆరుగురికి డయేరియా పాజిటివ్ రావడంతో గోపాలపురం ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు.



జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రం హాస్పిటల్ పరిస్థితులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మండలంలో 20 బృందాలు సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆసుపత్రిలో పేషెంట్లకు పలు టెస్టులు చేసి అబ్జర్వేషన్ లో ఉంచి సెలైన్ బాటిల్స్ ను ఎక్కిస్తున్నారు.డయేరియా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాచి చల్లార్చిన మంచినీటిని తీసుకోవాలని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. డిప్యూటీ డిఎంహెచ్వో సంధ్య ఆస్పత్రికి డయేరియా వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# ప్రజా పిర్యాదులు పరిష్కార వ్యవస్థలో సమాచారం ఇవ్వడంలో సమన లోపం

**కాకినాడ బ్యూరో/ పిఠాపురం మార్చి 17 సూర్య న్యూస్** కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పాడా కార్యాలయంలో పాడ ప్రాజెక్ట్ డైరెక్టర్ పిడి ఆధ్వర్యంలో సోమవారం మొట్టమెదటిసారిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సోమవారం చేబట్టడం జరిగింది. అయితే ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా కార్యక్రమం చేపట్టడం అధికారులు సమన లోపమని ప్రజా సంఘాల నాయకులు ఏఐటీయూసీ సిఐటియు కార్మిక నాయకులు సాకా రామకృష్ణ ,కుంచె చిన్నపిడిని ప్రశ్నించారు. పిడి ఇకముందు ఇలాంటి తప్పిదాలు జరగవు అని హామీ ఇవ్వడంతో సమ్మతించిన నాయకులు కార్యాలయం ఎదుట మీడియాతో మాట్లాడారు. అసలే ఎటువంటి సమాచారం ప్రజలకు ఇవ్వకుండా కార్యక్రమం ఏర్పాటు చేయడం ఒక ఎత్తు అయితే అధికారులకు ప్రజలకు అసౌకర్యంగా ఇరుకు గదిలో ఏర్పటుచేసారని ఆ ఇరుకులోనే జనసేన నాయకులు పిర్యదులు చేసే ప్రజలకు అడ్డుగా మారి




అధికారులు కంటే ముందే జనసేన నాయకులు సమాధానం చెప్పడం అసహనం వ్యక్తంచేసిన నాయకులు,అధికారులు చేపట్టిన కార్యక్రమంలో అధికార పార్టీ నాయకులు పెత్తనం ఏంటని వారు మండిపడ్డారు. సమాచారం గురించి వివరణ అడిగితే జనసేన నాయకులు పార్టీ తరపున ఇది మా అడ్డ మేమే సమాచారం ఇస్తామని అవహేళనగా మాట్లాడారు. ప్రజాసంఘాలుగా మేము అడిగేది ఒకటే ఇది ప్రజా ఫిర్యాదులు వ్యవస్థ వేదిక పార్టీ కార్యాలయమా తెలపాలని డిమాండ్ చేసారు. ఇకముందు క్రమపద్ధతిలో ఈకార్యక్రమం చేపట్టాలని వారు కోరారు. పెన్షన్లు దరఖాస్తు గురించి అడిగితే సైట్ ఓపెన్ అవ్వటం లేదంటున్నారని 9 నెలల్లో కొత్త పెన్షన్ దారులకు దరఖాస్తుల గురించి ఎదురు చూస్తున్న సైట్ ఓపెన్ అవ్వట్లేదని వంకలు చెప్పడం మంచి పద్ధతి కాదని ఇళ్ల స్థలాలు, ఇతర సమస్యలు కి సైటు తక్షణమే ఓపెన్ చేయించి దరఖాస్తులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖండవల్లి సుబ్బారావు, బల్లిపాటి శ్రీను, నక్క లోవ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ పై అధికారులు దాడి..!



**కొవ్వూరు మార్చి 17 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని దేచెర్ల గ్రామంలో సర్వే నెంబర్ 84 వద్ద మెసర్స్ కేవి ఆర్ స్టోన్ క్రషర్ ద్వారా రోడ్డు మెటల్ అక్రమ రవాణాపై ఆదివారం అధికారులు దాడి చేశారు ఇక్కడ ఉన్న 3 కంప్రెసర్లు, మరియు 2 టిప్పర్లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా మైన్స్ శాఖ సహాయ సంచాలకులు డి. ఫణి భూషణ్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేశారు.ఈ సందర్భంగా సీజ్ చేసిన వాహనాలను సేఫ్ కస్టడీ కోసం స్టేషన్ హౌస్ ఆఫీసర్ కొవ్వూరుకు అప్పగించడం జరిగిందన్నారు.

## రాష్ట్ర బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడిగా లోకనాథ శర్మ



**గుంతకల్లు మార్చి 17 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం ఉపాధ్యక్షుడిగా గుంతకల్లుకు చెందిన టీ.వీ లోకనాథ శర్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి శర్మ తెలిపారు. 16-03- 2025 ఆదివారం రోజున కసాపురం శ్రీ ఆర్యవైశ్య వాసవి కళ్యాణ మండపంలో రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సంఘం ఎన్నికలు జరిగయి. 2025-2029 సంవత్సరములకు గాను నాలుగేళ్లపాటు లోకనాథ శర్మ పదవిలో కొనసాగుతారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తనకు అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వనికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బ్రాహ్మణ సంక్షేమం కొరకు పేద బ్రాహ్మణ ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## సమాచార హక్కు చట్టం బోర్డుకు
# నోచుకోని కార్యాలయాలు

**చౌడేపల్లి మార్చి 17 సూర్య న్యూస్ :** మండలం లోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం -2005 కు సంబందించిన స్వచ్ఛందముగా వెల్లడించవలసిన



నేమ్ బోర్డులను చట్టం ఏర్పాటై సుమారు ఇరవై సంవత్సరాలు గడుస్తున్ననూ ఏర్పాటు చేయలేదని,వీటిని ఏర్పాటు కై ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళిన కూడా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు ఉన్నారే గాని సమాచారం బోర్డును మాత్రం ఏర్పాటు చేయడం లేదని సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు ఉత్తరాది గీత అన్నారు.ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అంటేనే జవాబుదారీతనం, పారదర్శకత అని,అటువంటిది ప్రజలకు ఏదైనా సమస్యలు వస్తే సమాచార హక్కు చట్టం ప్రకారం ధరఖాస్తు చేసుకోవాలంటే ఎవరికి చేసుకోవాలో తెలియక,ఇబ్బంది పడుచున్నారని,అంతే కాకుండా కొన్ని కార్యాలయాలకు సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ధరఖాస్తు చేస్తే అధికారులు రాజకీయ నాయకుల ద్వారా ఫోన్లు చేయిస్తున్నారని ఆవిడ వాపోయారు.అంతే కాకుండా మండలం లో గల పౌరసమాచార అధికారులకు సమాచారం ఎలా ఇవ్వాలో తెలియదని,వాళ్ళకు సమాచార హక్కు చట్టం పై శిక్షణ ఇవ్వాల్సిఉందని ఆవిడ అన్నారు.

## అహంకారపు బ్యాంకు మేనేజర్ ను
# సస్పెండ్ చేయాలి

**: సిపిఐ నాయకులు వీరేష్, భాస్కర్ యాదవ్**

**పెద్దకడబూరు మార్చి 17 సూర్య న్యూస్** అహంకారపు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ ను అసిస్టెంట్ మేనేజర్ వేణు ను సస్పెండ్ చేయాలంటూ సోమవారం మండల









కేంద్రమ్కెన పెద్దకడబూరులోని స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సంద ర్భంగా సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, పార్టీ సభ్యులు రాజు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులకు సబ్సిడీ యూనిట్స్ ను కేటాయించిందన్నారు. పెద్దకడబూ రు మండలానికి 50 యూనిట్లు కేటాయించి, 91.5 లక్షలు మం జూరు అయినట్లు తెలిపారు. దీంతో అర్హులైన నిరుద్యోగులు ధరఖాస్తు చేసుకున్నా రన్నారు.ఇక్కడికి అధికారులు అర్హులైన వారికి కాకుండా రాజకీయ నాయకులు సూచించిన వారికే యూనిట్లు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కావున అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన నిరుద్యోగులకు యూనిట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఖాతాదారుల సమస్యలపై ధర్నా అనంతరం సీపీఐ పార్టీ బ్యాంకు మేనేజర్ కు వినతిపత్రం ఇవ్వాలని చూస్తే గంటవరకు బయటకు రాకుండా అహంకార పూరితంగా వ్యవహరించడం శోచనీయమన్నారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బ్యాంకు మేనేజర్ నిరంజన్ రెడ్డికి అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు తిక్కన్న, రెక్కల గిడ్డయ్య,మారెప్ప,ఆంజనేయ,లక్ష్మన్న, నాగేష్, రాము, బాబు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ఉపాధి కల్పించాలి

**పామిడి మార్చి 17 సూర్య న్యూస్ :** పట్టణంలో ఉన్నటువంటి విశాల పెర్రర్ వికలాంగుల మండల సమైక్య సభ్యులు లీడర్స్ సంఘ సభ్యులు సోమవారం తాసిల్దార్ శ్రీధర్ వినతి



పత్రం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ పామిడి పట్టణంలో నివసిస్తున్న వికలాంగులకు గతంలో 2011వ సంవత్సరంలో వికలాంగుల కాలనీ ఏర్పాటు చేయడం జరిగినది కావున కొన్ని సదుపాయాలు లేక ఇండ్లు నిర్మించలేదు కావున మాకు స్థలాలు కేటాయించి కాలనీ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది ఆయన మీకు స్థలాలు ఇచ్చే బాధ్యత నాది మీ స్థలాలు ఉండేది ఎంక్వయిరీ చేసి తప్పకుండా మీ స్థలాలు మీకు ఇస్తాను అని చెప్పడం జరిగింది అలాగే వికలాంగులకు అందరికి ఉపాధి హామీ పథకం ఇవ్వాలని అర్జీ ఇవ్వడం జరిగింది ప్రతి వికలాంగులు ఉన్న రేషన్ కార్డు లకు అంథోదయా కార్డ్స్ ఇవ్వాలని తహసీల్దార్ శ్రీధర్ ని కోరుతున్నారు.

# మళ్ళీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**అమలవుతున్న ఆరు గ్యారెంటీల పథకాలు**

**ప్రజా పరిపాలనలో సంతృప్తిగా ఉన్న ప్రజలు: జిల్లా కాంగ్రెస్ నేత గురజాల గోపి**

**పినపాక మార్చి 17 సూర్య న్యూస్.** రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రజా పాలన అందిస్తున్న అనుముల రేవంత్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ప్రధాన అనుచరులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నేత గురజాల గోపి ఆశాంభావం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో పేర్కొన్న ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందిస్తున్నారని, అదే విధంగా రాహుల్ గాంధీ నాయత్వంలో ఇందిరమ్మ పాలనను తెలంగాణా ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రెండవసారి కూడా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని ఆయన అన్నారు. గత పదేళ్ల తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుని రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసిందని ధ్వజమెత్తారు.. తెలంగాణ ప్రజలు గత ప్రభుత్వాన్ని పడగొట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని అన్నారు.మళ్ళీ అధికారం కోసం బీఆర్ఎస్





పార్టీ కుట్రలు, కుతంత్రాలు చేస్తోందని ధ్వజమెత్తారు. లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్ర ఖజానాకు గండి కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 లో ప్రజలిచ్చిన తీర్పునకు ఇందిరమ్మ రాజ్యం ఏర్పడి పదిహేను నెలలు కావస్తున్న నేపథ్యంలో ప్రజలకిచ్చిన వాగ్దానాలలోఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ, మహిళల హృదయాలలో చోటు సంపాదించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల ప్రజలు పూర్తి నమ్మకంతో ఉన్నారని అన్నారు. ప్రజలకు నిరాధారణమైన తప్పుడు సంకేతాలు చేరవేసి తిరిగి అధికారంలోకి రావాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.ఎవరెన్ని కుయు క్తులు పన్నినా తెలంగాణ ప్రజలు తిరిగి రేవంత్ రెడ్డి నే ముఖ్య మంత్రిగా ఎన్నుకుంటారని గోపీ విశ్వాసం వ్యక్తం చేశారు.

సూర్య

మంగళవారం 18 మార్చి, 2025

## పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై...
# ప్రజల అభిప్రాయాలు సేకరించండి

**రీ ఓపెన్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి**

**ఇప్పటివరకు 27,854 ఫిర్యాదులను పరిష్కరించాం**

**పిజిఆర్ఎస్ కు 209 దరఖాస్తులు:జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మార్చి 17 సూర్య న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు స్వీకరించిన 30,058 దరఖాస్తులకు గాను 27,854 ఫిర్యాదులను పరిష్కరించామని ఇందుకు సంబం ధించి సంబంధిత అర్జీదారుల నుండి అభిప్రాయాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరే ట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఇప్పటివరకు పరిష్కరించిన 27,854 ఫిర్యాదుదారుల నుండి అభిప్రాయాలు సేకరించాలన్నారు. పెండింగ్ లో ఉన్న 2,157 దరఖాస్తులను కూడా ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత కాల పరిమితిలోపు నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన సర్వే వివరాలు సేకరించాలన్నారు పెండింగ్లో ఉన్న 5,444 మంది మిస్సింగ్ సిటిజన్ డేటా, 195 మంది ఎంప్లాయిస్ డేటా, 14,141 హౌస్ హెూల్డ్ జియో ట్యాగింగ్ డేటా, నందికొట్కూరు, ఆత్మకూరు, ఆళ్లగడ్డ, డోన్ పట్టణ ప్రాంతాలలోని ఎంఎస్ఎంఈ, పి4 తదితర పెండింగ్ సర్వేలన్నింటినీ త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్లు, డిఎల్డిఓలు, ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు. సమస్యను సరైన రీతిలో పరిష్కరించకుండా ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో ముగించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించిన ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా ఎండార్స్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.





**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు...** 1)బేతంచర్ల మండలంలోని బైలుపేట కాపురస్థురాలు ఫైజున్ బీ తను గత 12 సంవత్సరాలుగా ప్రభుత్వ గృహానికి అర్జీ పెడుతున్నప్పటికి ఇప్పటి వరకు మంజూరు కాలేదని తనకు ప్రభుత్వ గృహమును మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. 2) నందికొట్కూరు మండలం దామగట్ల గ్రామంలో ఇంతకు ముందు బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మించుటకు వస్తే గ్రామ ప్రజలు, సర్పంచ్ కలసి నిర్మించకుండా అడ్డుకున్నామని ప్రస్తుతం మళ్లీ సెల్ టవర్ నిర్మించుటకు సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో గ్రామంలోని ప్రజలు ఆరోగ్యం పరంగా ఇబ్బందులకు గురవుతారని సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపాలని కోరుతూ దామగట్ల గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. 3) ఆళ్ళగడ్డ మండల కేంద్రానికి చెందిన మహేశ్వరమ్మ తన భర్త ఆక్సిడెంట్ లో మరణించి 5 సంవత్సరాలు అయిందని ఇప్పటి వరకు వితంతు పెన్షన్ మంజూరు కాలేదని తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో 209 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఏల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి


**-వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**

**చిలమత్తూరు మార్చి 17సూర్య న్యూస్:** మండలం పరిధిలోని కనిశెట్టిపల్లి, వడ్డిపల్లి గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉపాధి కూలీల పనులు పరశీలన చేశారు ఈ సంధర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత 2 నేలలు గా దాదాపు 9 వారలు ఉపాధి బిల్లులు మంజూరు కాక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడితున్నారు తక్షణమే పెండింగ్ బిల్లులు,పనిముట్లు,పే స్లెప్పులు పని ప్రదేశంలో నీటి సౌకర్యం,ప్రథమ బాక్స్ ను ఏర్పాటు చేయాలని పని ముట్లులతో ఉపాధి కూలీలు నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం ఉపాధి కూలీలు ఆదినారాయణ ,నంజుడప్ప, నరసమ్మ,సరోజమ్మ, యశోదమ్మ, అక్కమ్మ, రత్నమ్మ, ప్రభావతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## రక్త బంధం ట్రస్టు సభ్యులు చెడుపోతుల వీరప్పకి...
# సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పురస్కారం

**ధర్మవరం మార్చి 17 సూర్య న్యూస్** ధర్మవరం నియోజవర్గం పోట్లమరి కి చెందిన రక్త బంధం ట్రస్టు సభ్యులు చెడుపోతుల వీరప్ప మాట్లాడుతూ పొన్నూరు కిరాణా



అసోసియేషన్ కళ్యాణ మండపం నందు ఆదివారం మన పొన్నూరు బ్లడ్ అసోసియేషన్ 9వ వార్షికోత్సవం సందర్భంగా మన పొన్నూరు బ్లడ్ అసోసియేషన్ చైర్మన్ టి ఉమా శంకర్ ప్రముఖ కవి రచయిత రంగు శెట్టి రమేష్ ఉద్యోగ రాజకీయ విశ్లేషకులు చందు సాంబశివరావు స్థానిక నాయకులు పార్వతి నాయుడుచేతుల మీదగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పురస్కారాలను అందుకోవటం జరిగింది.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత చెడు పోతుల వీరప్ప మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పురస్కారాల అవార్డు నన్ను ఎంపిక చేసిన మన పొన్నూరు బ్లడ్ అసోసియేషన్ చైర్మన్ తిరుమల శెట్టి ఉమాశంకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డు రావడానికి ముఖ్య కారణం నిరంతరం తాను 8 సంవత్సరాల నుంచి ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు వచ్చిందని తెలిపారు తనకు అవార్డు రావటం వలన మరింత బాధ్యతలు పెరిగిందని జాతీయ పురస్కారం రక్తబంధం ట్రస్ట్ సభ్యులు మా మిత్రులు శ్రేయోభిలాషులందరికీ అంకితం చేయడం జరుగుతుంది అని ఆనంద వ్యక్తం చేశారు గత ఎనిమిది సంవత్సరాల నుంచి ఎంతో మంది తలసేమియా చిన్నారులకు రక్తదానం చేస్తూ ఆకలితో ఉన్న అభాగ్యులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతు న్నది. ఈ అవార్డు అందుకున్న చెడుపోతుల వీరప్ప, నీ పలువురు అభినందించారు.

# ఖాళీ ప్లాట్లు...ముళ్ళ కంపలతో పాట్లు..!

**ఖాళీ ప్లాట్లతో తిప్పలు...!... ఇంతకీ ఇది మునిసిపాలిటీ పరిధిలో ఉందా...?**

**గుంతకల్లు మార్చి 17 సూర్య న్యూస్ :**







పట్టణంలోని కొనకొండ్ల గేట్(భీమా పార్క్ వెనకాల) అండర్ గ్రౌండ్ పరిసర ప్రాంతాలలో ఖాళీ ప్లాట్లను అధికారులు పట్టించుకోవడం లేదు. వాటిలో ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు పెరగకుండా చూసుకోవడం ప్లాట్ల యాజమాన్యుల బాధ్యత, నిర్లక్ష్యం చేసే వారికి నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకోవాల్సిన మునిసిపాలిటీ అధికారులు ఏమాత్రం స్పందించడం లేదు. దీంతో ఖాళీ ప్లాట్లలో ముళ్ళ చెట్లు పెరిగి చుట్టుపక్కల ఇళ్లల్లోకి ముళ్ల కంప చెట్లు కొమ్మలు పెరిగి వస్తున్నాయి.తమ ఇళ్ళల్లోకి వెళ్ళాలన్న భయంతో వెళ్ళాలి.ఆర్డిటి కాలనీ,అండర్ గ్రౌండ్ పరిసర ప్రాంతాలలో ముళ్ళ కంపలు పెరగకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాల్సిన యాజమానులు కొన్ని సంవత్సరాల తరబడి వాటి వైపు తిరిగి చూడటం లేదు. పరిసర ఇళ్ల ప్రజలు కూడా చెత్తాచెదారాన్ని ఖాళీ ప్రదేశాలలో వేస్తుండడంతో పాములు, తేళ్లు విష ప్రాణులు సంచరిస్తున్నాయి. సొంత ఇళ్లల్లోకి రావాలన్న అక్కడున్న చిన్నపిల్లలు చాలా భయభ్రాంతులకు గురవుతున్నారు.స్థల యజమానులు సొంత అవసరాల కోసమో లేదా స్వలాభాల కోసమో కొని ప్లాట్లు అలాగే వదిలేస్తున్నారు.చెట్లు వేపుగా పెరగడం వల్ల గుబురు గుబురుగా చెట్లు పెరగడం వల్ల దొంగల భయం ఎక్కువగా ఉంది. అక్కడున్న కొన్ని ఇళ్లలో బీరువాలు పగలగొట్టి దొంగతనాలు జరిగయి. ఇంతకుముందు చాలాసార్లు స్థల యాజమానులకు తెలియజేసిన స్పందించకపోవడం గమనార్హం. ఈ చెట్లు ఉండడం వలన తాగుబోతులకు అడ్డగా మారాయి. అక్కడున్న మహిళలు బజారు నుంచి ఇళ్ళల్లోకి వెళ్ళాలంటే ఖాళీ స్థలాలలో మందు తాగుతు కనిపిస్తుంటారు. ఇళ్లల్లోకి వెళ్లాలన్న బిక్కుబిక్కుమంటూ భయభ్రాంతులకు గురి అయ్యి ఇళ్లల్లోకి వెళ్లాల్సి ఉంటుంది. అండర్ గ్రౌండ్ సమీపాన ఒకపెద్ద పైపు లైను వుంది ఈ పైపు లైను రెండు నెలకు ఒక సారి పగిలిపోతుంది.పైపు లైన్లు పగిలి నీరు వృథా అవుతూనే ఉంటాయి.నీరు అక్కడ నిలువ వుండి మురుగు వాసన వస్తూనే వుంటుంది.పగిలిపోయిన పైపు లైన్ మరమ్మత్తుల కోసం గుంతలు త్రవ్వి అలాగే వదిలేస్తుంటారు.పగిలిన పైపు లైన్లు మరమ్మత్తుల కోసం వస్తూనే వుంటారు కానీ అక్కడ వున్న ముళ్ళ పొదలు,తాగి పారేసిన సీసాలు ఇవేమీ అధికారులకు కనిపించవు.ఇకనైనా ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి వీటిలో ఉన్న కంప చెట్లను తొలగించి, విషపు ప్రాణుల నుంచి, దొంగల నుంచి ఈ కాలనీ వాసులను తమను ప్రమాదాల బారిన పడకుండా చూడాలని ఇల్ల యజమానులు కోరుకుంటున్నారు.

## ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు
# కంప్యూటర్ సంబంధిత కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**ఆలూరు (రూరల్) మార్చి 17 సూర్య న్యూస్:** ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్కిల్ హబ్ శిక్షణ కేంద్రంలో కంప్యూటర్ సంబంధిత కోర్సులకు దరఖాస్తులను




ఆహ్వానిస్తున్నట్లు స్కిల్ హబ్ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ రమాదేవి, నైపుణ్యాధికారి ఆనంద్ రాజ్ కుమార్ సోమవారం తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్కిల్ హబ్ శిక్షణ కేంద్రంలో యువతీ, యువకులకు కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ మరియు ఐటీ హెల్ప్ డెస్క్ కోర్సులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 90 రోజుల శిక్షణ కాలంలో కంప్యూటర్ స్కిల్స్, టైపింగ్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, థియరీ, కమ్యూనికేషన్ స్కిల్స్తో పాటు సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందన్నారు. కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ మరియు ఐటీ హెల్ప్ డెస్క్ కోర్సులకు ఇంటర్మీడియేట్, డిగ్రీ, డిప్లొమా, బీటెక్, ఎంబీఏ పూర్తి చేసిన వారు అర్హులని చెప్పారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు మరిన్ని వివరాలకు 9010003132 నంబర్ ను సంప్రదించాలన్నారు.

# రైతుల గోడు పట్టదా

**ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు**

**అన్నదాత సుఖీభవ పథకం అడ్రస్ లేదు.. కాంగ్రెస్ సీనియర్ నేత డా.ఎన్ తులసిరెడ్డి**

**వేంపల్లె మార్చి 17 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల గోడు ఏ మాత్రం పట్టడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత డా.ఎన్ తులసిరెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కూడా లభించడం లేదని వాపోయారు. అలాగే అన్నదాత సుఖిభవ పథకం అడ్రస్ లేదని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు తెరిచి మద్దతు ధరకు పంట ఉత్పత్తులను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖిభవ కింద ప్రతి రైతు ఖాతాకు ఈ ఏడాది బకాయిలతో కలిపి రూ.40 వేలు వేయాలని విజ్ఞప్తి చేశారు.



# ప్రశాంతంగా జరిగిన పదో తరగతి పరీక్షలు

**మహానంది మార్చి 17 సూర్య న్యూస్ :** మండలంలోని తిమ్మాపురం, గాజులపల్లె గ్రామాల్లోని ఆదర్శ,క్రీస్తుజ్యోతి, జడ్పీ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటల నుండే పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చేరుకున్నారు. హాల్ టికెట్లను పరిశీలించిన అనంతరం పరీక్షా కేంద్రంలోనికి అనుమతించారు.పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకుని వారికి కేటాయించిన సీట్లు చూసుకుని, పరీక్ష సమయానికి ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు.పాఠశాల కేంద్రాల్లో ప్రతిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంత వాతావరణంలో, పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయి.






# ప్రభుత్వ ఆధ్వర్యంలో శ్రీవిశ్వావసు తెలుగు నామ సంవత్సర వార్షికోత్సవాలు

**రాష్ట్ర ప్రభుత్వ సృజనాత్మక తెలుగుబాషా సాంస్కృతిక శాఖ వారి**

**రెండు రంగస్థలం పౌరాణిక నాటక ప్రదర్శనలు**

**పామిడి మార్చి17 సూర్య న్యూస్** భారతీయ తెలుగు సాంప్రదాయము లోబాగంగా జానపద,పౌరాణిక,సంస్కారం,సాంస్కృతిక,సాంప్రదాయం,తెలుగుభాషాతత్వం,పద్ధతులు,వినయం, విజ్ఞానం,కట్టుబాట్లు, గౌరవ మర్యాదలు, తదితర లాంటివన్నీయి గ్రీష్మ కాల వాపి జలంబు వలె, సంస్కృతి వలే దిన దినంబు అడుగంటి పోయి మాయమైపోతున్న తరుణంలో మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డులో స్వరరాగ నాటక కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యం. దేవరాజు దాదాపు 12 సంవత్సరములుగా పౌరాణిక రంగస్థల పద్య నాటకాల యందు ఉచితముగా తన శక్తి మేరకు ఔత్సాహిక కళాకారులతో ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా తన సమితి శిక్షణాలయంలో ఉచితముగా శిక్షణ ఇస్తూన్నాడు.అందుకు ఫలితముగా గుర్తించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సృజనాత్మక తెలుగు భాషా,సాంస్కృతి శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీవిశ్వావసు తెలుగు నామ సంవత్సర వార్షికోత్సవాల సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పౌరాణిక రంగస్థల నాటక ప్రదర్శనములు ప్రభుత్వ సహాయ సహకారంతో బీద కళాకారుల సహాయార్థమై స్వరరాగ నాటక కళా సమితికి రెండు గొప్ప ఉచిత పౌరాణిక పద్య నాటక ప్రదర్శనములు కల్పించినది. ఇందులో భాగంగా ఈనెల 21వ తేదీ శుక్రవారం పామిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు రాత్రి 8 గంటలకు శ్రీసత్యహరిచంద్ర అను పూర్తి నాటకమును ప్రదర్శింప బడుచున్నది. కావున తిలకించుటకు అందరిని ఆహ్వానిస్తున్నాము. అలాగే గార్లదిన్నె మండలం కొప్పులకొండ గ్రామంలో 27వ తేదీ గురువారం రెండవ నాటకం ప్రదర్శింప బడునని, స్వరరాగ నాటక కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యం.దేవరాజు, గౌరవ అధ్యక్షుడు పుంజా, కృష్ణారావు, డైరెక్టర్ స్టేజి మేనేజర్ కొప్పులకొండ బెస్తసుబ్రహ్మణ్యం లు ఒక పత్రికా ప్రకటనలో తెలుపుతూ ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పదవతరగతి పరీక్షలు

**చౌడేపల్లి మార్చి 17 సూర్య న్యూస్ :** మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎ,బి సెంటర్ల లో ప్రశాంతముగా పదవతరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా చౌడేపల్లి యస్సై నాగేశ్వర్ రావు పరీక్షా కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు.విద్యార్థులను నిర్దేశించిన సమయంలోపు కేంద్రాల్లోనికి తనిఖీ చేసి అనుమతించాలన్నారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసి ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ను అమలు చేసి, విద్యార్థులు మినహా ఇతరులను అనుమతించ కూడదని,బహిరంగంగా గుమికూడకుండా చర్యలు తీసుకోవాలని, పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులందరూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలని మాస్ కాపీయింగ్ కు, మాల్ ప్రాక్టీస్ లకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉండే జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు పరీక్ష ముగిసే అంతవరకు తెరవడానికి వీలు లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రశ్నాపత్రాల భద్రత పరీక్షా పత్రాల రవాణా సమయంలో కూడా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకున్నారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, పరీక్షా కేంద్ర సూపరింటెండెంట్ లు ఎవరు పరీక్షా కేంద్రాలలోనికి వాచీలు, క్యాలిక్యులేటర్స్, సెల్ ఫోన్స్ తీసుకురాకూడదు అని సూచించారు.పరీక్షా కేంద్రం పరిసరాలలో ఏదైనా సమస్య ఉత్పన్నమైతే వెంటనే నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని, పరీక్షలు పూర్తయ్యే వరకు అధికారులు ,మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని విధులు నిర్వర్తించే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.



# రామకృష్ణ హత్య కేసులో నిందితులు అరెస్టు

**ఆయుధం స్వాధీనం**

**పుంగనూరు మార్చి 17 సూర్య న్యూస్:** రాష్ట్రం లోనే రాజకీయ కారణాలతో జరిగిన పుంగనూరు నియోజక వర్గం,పుంగనూరు మండలం,చంద్రమాకుల పల్లి






గ్రామపంచాయతీ,కృష్ణాపురం లో రామ కృష్ణ హత్యకాండ అందరికీ తెలిసినదే. ఈ హత్యకాండలో పోలీసులు సక్రమంగా విధులు నిర్వర్థించలేదని సర్కిల్ ఇన్స్పెక్టర్, హెడ్ కానిస్టేబుల్ సస్పెండ్ ఐన విషయం తెలిసినదే.15 మార్చి 2025 న జరిగిన హత్యకాండ లో కేసుపురోగతి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేయ బడ్డాయని జిల్లా యస్పి మణికంఠ చండోలు తెలియజేశారు.ఈ సందర్భంగా యస్పి మాట్లాడతూ రామకృష్ణ హత్య లో ప్రత్యక్షంగా పాల్గొన్న ప్రధాన నింధుతుడు ఏ1 వెంకట్రమణ, ఏ5యం.రెడ్డెప్ప రెడ్డి లను పోలీసులు అరెస్టు చేశారు.ఇదే కేసులో ఏ2గా యన్.మహేష్ హత్యకు ప్రేరేపించడం తో పాటు,హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని సరఫరా చేశాడు.ఇతను ప్రస్తుతం పరారీ లో ఉన్నాడు,ఏ3,ఏ4 త్రిలోక్ నాయుడు,రజిని ఇద్దరు కుట్రరచనలో పాలుపంచుకోవడం జరిగింది.ఏ5 రెడ్డెప్ప రెడ్డి ప్రస్తుత శాసన సభ్యులు అనుచరుడు.ఇతను హత్యకు ముందు,హత్యకు తర్వాత నిరంతరంగా ఫోన్ సంభాషణ కల్గిఉన్నట్లుగా పోలీసులు గుర్తచారు.నిందుతులు పలు భూ ఆక్రమణలు, బెదిరింపులు ఘటనల్లో పాల్గొన్నట్లు పలు ఆధారాలు ఉన్నాయని,పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆయుధాన్ని ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపడం జరిగిందని ,ఈ హత్య ఈ ప్రాంతం లో కొన్ని సంవత్సరాలు గా కొనసాగుతున్న రాజకీయ ఆదిపత్య పోరులో భాగమని పోలీసులు నిర్ధారించారు.అంతే కాకుండా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి పరారీ లో గల నిందులకోసం గాలింపు చర్యలు చేపట్టడమైన దని, నిందితుల అక్రమ ఆస్తులను గుర్తించి,స్వాధీనదిశగా చర్యలు చేపట్టడమైనదని,ఈ హత్యకాండలో సాక్షులకు ప్రత్యేక రక్షణకల్పిస్తామని యస్పి తెలియజేశారు.

## పంటలు ఎండిపోతున్నాయి నీరివ్వండి

**చిలమత్తూరు మార్చి 17సూర్య న్యూస్:** మండల పరిధిలోని కోడూరు గ్రామంలో కోడూరు చెరువు కింద పంటలు పండిస్తున్న పొలాలకు నీరు వదలాలని కోడూరు గ్రామ రైతులు,



వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సోమవారం డిప్యూటీ తాసిల్దార్ జగన్నాథ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కోడూరు చెరువు కింద మొక్కజొన్న, రాగి, వరి పంటలు పండిస్తున్నా మన్నారు. ఎండలు తీవ్రమవడంతో వేసిన పంటలు దాదాపు 100 ఎకరాలు వరకు కుషావతి నదిలో ఉన్న నీటి ద్వారా నీటిని పంటలకు వదులుకుంటూ ఉండేవారమన్నారు. ఆ కుషావతి నదిలో కూడా ఇప్పుడు నీరు ఇంకిపోవడంతో పంటలకు నీరందక ఎండిపోతున్నాయని రైతులు అన్నారు. కావున తక్షణమే ఆ పంటలకు చెరువులో ఉన్న నీటిని కుశావతి నదిలోకి వదిలి పంటలు ఎండిపోకుండా కోడూరు చెరువు ద్వారా నీటిని అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, రైతు సంఘం నాయకులు లక్ష్మి నారాయణ, రామ చంద్ర, క్రిష్ణ, నరసింహ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశాది కళాకారుడు రామ మోహన్ మృతి

**రైల్వే కోడూరు మార్చి 17 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండలం సదరు పంచాయతీ లోని పుటిక వారి పల్లి గ్రామానికి చెందిన వియ్యాల రామ్మోహన్ ఆశాది కళాకారుడు



ఆదివారం తెల్లవారుజామున గుండె పోటుతో మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది వారి కుటుంబం మొత్తం గంగ జాతరలు ఏకవీర గంగమ్మ జాతరలు చేయిస్తూ పెద్దలు మృతి చెందడంతో ఆయన బాధ్యత తీసుకొని మత పది సంవత్సరాలుగా పలు జాతరలో పాల్గొంటూ పలు కార్యక్రమాల చేపడుతూ పలువురు శాత మంచి పేరు తెచ్చుకొని పొందుతున్నారు ఆయన మృతి బాధాకరమని పలువురు నాయకులు పార్టీలు కతీతంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## జిల్లా పరిషత్ లో హై స్కూల్ ప్లస్ లు కొనసాగించాలి

**పేద విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్య తో అందించాలి.**

**జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు ప్రమోషన్ల సమస్యలు తీరాలి**

**శాసన మండలిలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి**

**నెల్లూరు మార్చి 17 సూర్య న్యూస్** ప్రస్తుతం మన రాష్ట్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ం పాఠశాలలు ప్రభుత్వ విద్యా వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. పేద గ్రామీణ ఆడపిల్లలకు



అందుబాటులో జూనియర్ కళాశాల లేక చదువుకు దూరం కాకూడదు అన్న ఆలోచనతో జూనియర్ కళాశాల లేని మండలాలలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ( ఎన్ ఈ పి-2020) అమలులో భాగంగా, 2023 వ సంవత్సరం లో ఇంటర్ మీడియట్ కొరకు గ్రామీణ ఆడపిల్లల కోసం 292 హైస్కూల్ ం పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభించింది అని తెలిపారు.. వీటి వలన పేద, బడుగు, బలహీన గ్రామీణ ఆడపిల్లలు ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకోవడానికి ఈ రోజు అవకాశం ఏర్పడింది అని చెప్పారు. దీని తో పాటు సర్వీస్ రూల్స్ సమస్య కారణంగా జిల్లా పరిషత్ హై స్కూల్ టీచర్ల కు తమ సర్వీస్ లో ఒక్క ప్రమోషన్ కూడా లభించక ఎంతో వేదన చెందుతుండే క్రమంలో వారిలో అర్హత కలిగిన వారికి పీజీటీ లుగా ప్రమోషన్ లు కలిగే చక్కటి అవకాశం ఏర్పడింది అని ఆయన చెప్పారు.ఆ తరువాత సంవత్సరం 2024 లో మరో 210 కో ఎడ్యుకేషన్ పాఠశాలను హై స్కూల్ ప్లస్ గా ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని వివరించారు..అయితే గత సంవత్సరం ప్రభుత్వం మారాక ఇందులో విద్యార్థులు చేరినప్పటికీ స్థాఫ్ నియామకాలు చేపట్టలేదు అన్నారు.తద్వారా చాలా మంది పిల్లలు డ్రాప్ అయ్యారు అని చెప్పారు. అయితే, ఇప్పుడు పిల్లలు తక్కువగా ఉన్నారని జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో ఉన్న మొత్తం 502 హై స్కూల్ ప్లస్ పాఠశాలలనే రద్దు చేస్తామని చెప్తున్నారు. ఇది పేద విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది అని చెప్పారు.అలానే దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల ప్రమోషన్ లపై వారి కెరియర్ మీద తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నది అని తెలిపారు.ఈ నేపథ్యంలో హైస్కూల్ మరియు పాఠశాలలుగా అయినా లేదా వాటిని జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలలుగా అయిన పేరు మార్చి వీటిని మాత్రం ఇలానే కొనసాగించడం తో పాటు మిగిలిన 210 హై స్కూల్ ప్లస్ లలో కూడా పీజీటీ ల నియామకం జరిపి , పేద, బడుగు, బలహీన గ్రామీణ విద్యార్థులకు ఇంటర్ విద్యను చేరువ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# జాప్యం లేకుండా ప్రజాసమస్యలు పరిష్కరించాలి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్... ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 303 అర్జీలు...అర్జీదారులకు భోజన ఏర్పాట్లపై విశేష స్పందన**

**నెల్లూరు మార్చి 17 సూర్య న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలని



జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు డిఆర్వో ఉదయభాస్కర్‌రావు, డ్వామా పీడీ గంగాభవాని, డిపివో శ్రీధర్‌రెడ్డి, జడ్పీ డిప్యూటీ సిఇవో మోహన్‌రావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

**అర్జీదారులకు భోజన ఏర్పాట్లపై విశేష స్పందన:** ప్రతిసోమవారం సుదూర ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కు వస్తున్న అర్జీదారులకు మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించడం పట్ల విశేష స్పందన లభిస్తోంది. అర్జీదారులకు మధ్యాహ్నం భోజనం అందించాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేయగా గతవారం నుంచి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. అన్న క్యాంటీలకు భోజనం అందించే సుభోజన వారు మంచి రుచికరమైన భోజనాన్ని అర్జీదార్లకు అందించారు. దీంతో అర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అర్జీలను అందజేసి బయటకు రాగానే మంచి



భోజనం అందించడంతో ప్రభుత్వ ఏర్పాట్ల పట్ల అర్జీదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ధాన్యం కొనుగోళ్లలో రైతుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి:-** జిల్లాలో ధాన్యం ధరలు రోజురోజుకి తగ్గిపోతున్నాయని, దీంతో రైతులు చాలా నష్టపోతున్నారని, వెంటనే రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని అఖిలపక్ష రైతు సంఘం నేతలు జిల్లా కలెక్టర్‌కు ఆనంద్‌కు వినతిపత్రం అందజేశారు. మిల్లర్లు పుట్టికి రూ.16500 మాత్రమే ఇస్తున్నారని, తేమశాతం పేరుతో 70కిలోల ధాన్యాన్ని తీసుకుంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. గత వారం రోజులుగా 20వేల రైతులు ఆరబోసుకుని వున్నారని, గోతాలు లేనందున ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. మిల్లుకు తీసుకెళ్లేందుకు జిపిఎస్ ఉన్న ట్రాక్టర్లు దొరకడం లేదని, జిపిఎస్ ఏర్పాటుచేసుకుని అది యాక్టివేట్ కావడం లేదని చెప్పారు. ఇంకా ధాన్యం ధరలు తగ్గే అవకాశం వుంది. ప్రభుత్వం తరపున రైతుల సమస్యలు పరిష్కరించి రైతులకు మంచి ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌కు విన్నవించారు.

**మాజీ సైనికుల భూములను కాపాడాలని వినతి:-** జిల్లాలో మాజీ సైనికులకు ప్రభుత్వం కేటాయించిన భూములను కొంతమంది ఆక్రమించి మాజీ సైనికులను ఇబ్బందులు పెడుతున్నట్లు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు



మహబూబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. చాలా ప్రాంతాల్లో మాజీ సైనికుల భూములను స్థానికులు ఆక్రమిస్తున్నారని, అధికారులు దగ్గరుండి మాజీ సైనికులకు భూములు అప్పగించాలని కోరారు. వెంకటాచలం మండలం చెముదుగుండ గ్రామం కుంకుమపుడి వద్ద దాదాపు 70 ఎకరాలు మాజీ సైనికులకు ప్రభుత్వం కేటాయించిందని, ఇందులో కొంత భూమి కబ్జాదారుల చేతుల్లో వుందన్నారు. ఆన్‌ల్కెన్, అడంగళ్‌లో కూడా ఇంకా చాలామంది మాజీ సైనికుల పేర్లు నమోదు చేయలేదని, వెంటనే మాజీ సైనికుల భూములకు రక్షణ కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విన్నవించారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 303 అర్జీలు:-** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 303 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 150, మున్సిపల్‌శాఖకు సంబంధించి 23, సర్వేకు 20, పంచాయతీరాజ్‌శాఖకు 30 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు, బాలికల భద్రతకు శక్తి యాప్ రక్షణ కవచం

**:జిల్లా యస్.పి. జి.కృష్ణకాంత్**

**నెల్లూరు మార్చి 17 సూర్య న్యూస్** ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు శక్తి యాప్ గురించి కరపత్రాలను ఆవిష్కరించి, మహిళలకు స్వయంగా అందజేసి, శక్తి మొబైల్ యాప్



ను స్వచ్ఛందంగా డౌన్లోడ్ చేసుకోవాలని పిలుపునిచ్చిన జిల్లా యస్.పి.రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం ఏర్పాటుచేసిన శక్తి యాప్ ప్రతి మహిళ తప్పక డౌన్లోడ్ చేసుకోవాలి.శక్తియాప్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల విపత్కర పరిస్థితులలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని రక్షిస్తారు.జిల్లా వ్యాప్తంగా శక్తి మొబైల్ యాప్ పట్ల ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించి, వారి మొబైల్స్ లో యాప్ ను నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ చేయించాలని ఆదేశాలు.ఆపద సమయాల్లో శక్తి యాప్ ఏవిధంగా పని చేస్తుందన్న విషయాన్ని మహిళలకు క్లుప్తంగా వివరించాలి.సమాజంలో వివిధ రకాల నేరాలు జరిగినప్పుడు వెంటనే శక్తి యాప్ తో పాటు 100, 112, 1930, 1972, 1098 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించిన యెడల ఆపదలో ఉన్న వారికి పోలీసులు అండగా నిలుస్తారని తెలిపారు.

## రెండవ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహారదీక్షలు

**మణుగూరు మార్చి 17 సూర్య న్యూస్:** పట్టణ కేంద్రంలోని స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదురుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు సోమవారం రెండవ రోజుకు



చేరుకున్నాయి. పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు షమీం అక్తర్ నివేదిక 59 కులాల జనాభా దామాషా ప్రకారం ఏ.బి.సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తర్వాతేనే గ్రూప్ 1,2,3 ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాల్లో ఎస్సిలోని 59 కులాలకు న్యాయం జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. దీక్షలో కొమ్ము హుస్సేన్, మణుగూరు మండల ఇన్చార్జి మోదుగు వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు మందా కృష్ణ, ఎంఎస్పి నాయకులు అర్రా కనకన్న, రాజన్న, య. కార్తీక్, మహిళా నాయకులు రాసపల్లి లక్ష్మి, మంద లక్ష్మి, రాచపల్లి భవాని, గొర్రె లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఏ హెచ్ ఓ ఫౌండేషన్

**హిందూపురం మార్చి 17 సూర్య న్యూస్:** స్థానిక రూరల్ మండల పరిధిలోని తుమకుంట ప్రాంతం కి చెందిన రషిదా –శామ్యూల్ కు కుమారుడు ఆదివారం తూముకుంట చెక్ పోస్ట్



దగ్గర ఆటో యాక్సిడెంట్ జరిగింది. అక్కడ కక్కడ వెంటనే ఒక మనిషి మరణించాడు, ఇంకొక మనిషి సీరియస్ గా ఉందని దగ్గర ఉన్న అనంతపూర్ గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకెళ్లారు ,చాలా నిరు పేదకుటుంబం అయినందుకు ఆసుపత్రిలో చికిత్స చేయించడానికి ఆర్థిక సమస్యతో సతమవుతున్న విషయం తెలుసుకున్న హిందూపూర్ సోషల్ మీడియా ఏ హెచ్ ఓ ఫౌండేషన్ సభ్యులందరూ కలిసి వాట్సాప్ స్టేటస్ లో అలాగే స్నేహితులతో కలిసి రూ.20, వేల రూపాయలు సహాయం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు బాలకృష్ణ , అనంతపురం అధ్యక్షుడు పవన్,నాగ ,పవన్, అజయ్ ,సాయిదేవ్, గణేష్, బాలు ,పవన్ ,చరణ్, ఈతేష్ నరసింహనాయుడు ,తరుణ్ ,బాలసాయి ,రసూల్ దీనికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ఏ హెచ్ఓ ఫౌండేషన్ తరఫునుంచి ప్రత్యేక ధన్యవాదాలు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

**ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్**

**మంత్రాలయం మార్చి 17 సూర్య న్యూస్** నియోజవర్గం లో ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134 వ జయంతి వేడుకలను జయప్రదం చేయండి.ఈ




సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు యొబు, దావీదు, అనీల్, నాతానియేల్,ఇశ్రాయిల్, అనంద్,బబ్లు, అబ్రాహాము, బాలు,మరియు ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్, మాట్లాడుతూ ప్రజాసంఘాలను కలుపుకొని అంగరంగ వైభవంగా జరగబోతున్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా మంత్రాలయంలో ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే ఎమ్మార్వో ఆఫీస్ పక్కన సభ స్థలం ఏర్పాటు చేసి వృద్ధులకు, వితంతువులకు వస్త్రాలు దానం చేసే కార్యక్రమం కూడా చేస్తామని వారు తెలియజేశారు.మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రతి ఒక్కరు సహకరించి భారీ ఎత్తు తరలి రావాలని వారు విజ్ఞప్తి తెలియజేశారు.

# గ్రామ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

**తలాటం మురళీకృష్ణ**

**పెదపూడి మార్చి 17సూర్య న్యూస్:** గ్రామ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చిగ్రామ అభివృద్ధికి దోహదపడాలని సేవక్రీయం ట్రస్ట్ అధినేత తలాటం మురళీకృష్ణ అన్నారు, కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో శ్రీ లక్ష్మీ గణపతి సరస్వతి దేవి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయము నందు నూతనంగా నిర్మించిన ఆలయ శిఖరానికి నిర్మాణానికి 1,70,000 వేలు రూపాయలు అందజేశారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చక్రపాణి మాట్లాడుతూ కరకుదురు గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి సరస్వతి దేవి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు ఇన్ని రోజులుగా ఆలయానికి శిఖరం లేకుండానే మందిరంగా ఒక దేవాలయం గా పూజలు చేయడం జరుగుతుందని, ఈ దేవాలయానికి ఆలయ శిఖరం ఉండాలని సేవాక్రీయం ట్రస్ట్ అధినేత తలాటం మురళీకృష్ణను కోరగా ఆయన వెంటనే స్పందించి ఈ ఆలయ శిఖర నిర్మాణానికి తన వంతు సహాయంగా లక్ష 70 వేలు రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు, ఈ దేవాలయం అభివృద్ధితోపాటు గ్రామంలో ఏ మంచి పని చేసినా ఆయన వంతు సాయం ఉంటుంది అని ఆయన అన్నారు కరకుదురు గ్రామానికి ఎన్నో సేవా





కార్యక్రమాలు చేశారని, కరకుదురు గ్రామంలో ఉన్న ప్రతీ దేవాలయానికి తన వంతు సహాయ సహకారాలు అంద చేస్తున్నారని,సేవాక్రీయం ట్రస్ట్ ద్వారా ఈ దేవాలయానికి సమాజ అభివృద్ధికి గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్న తలాటం మురళీకృష్ణ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, ఈ సేవక్రియం ట్రస్ట్ ద్వారా ఇంకా అనేక మంచి మంచి కార్యక్రమాలు చేసి ముందుకు వెళ్లాలని, ఆ దేవుడు ఆశీస్సులు మురళీకృష్ణ కు ఎల్లవేళలా ఉండాలని అర్చకులు చక్రపాణి తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉద్యాన శాఖ అధ్వర్యంలో రైతులకు శిక్షణ

**రైల్వే కోడూరు మార్చి 17సూర్య న్యూస్:** ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడిలో పూత పిందె దశలో సస్యరక్షణ, ఫ్రూట్ కవర్స్ వినియోగం మరియు మార్కెటింగ్ పై ఉద్యాన



కళాశాల అనంతరాజుపేట ఆడిటోరియం నందు 19.3.25 బుధవారం నాడు ఉద్యాన పరిశోధన స్థానం మరియు కళాశాల, అనంతరాజుపేట శాస్త్రవేత్తలచే రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున రాజంపేట డివిజన్ లోని కోడూరు, రాజంపేట నియోజకవర్గ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోడూరు, రాజంపేట ఉద్యాన అధికారులు యం.భాస్కర్,జి.సురేష్ బాబు తెలియచేశారు.

## మన రక్తదానం మరొకరి ప్రాణదానం

: చంద్రశేఖర్ రెడ్డి

**ధర్మవరం మార్చి 17 సూర్య న్యూస్** ధర్మవరం పట్టణం చెందిన రక్త బంధం ట్రస్ట్ సభ్యులు ధర్మవరం కి చెందిన చంద్రశేఖర్ రెడ్డి సోషల్ మీడియాలో బత్తలపల్లి ఆర్ డి




టి హాస్పిటల్ లో కళ్యాణ్ దుర్గం చెందిన ఐశ్వర్య అనే చిన్నారికి అత్యవసరంగా రక్తం కావాలని సోషల్ మీడియా ద్వారా చంద్రశేఖర్ రెడ్డి కి తెలిసిన వెంటనే స్పందించి ధర్మవరం నుంచి బత్తలపల్లి ఆర్ డి టి హాస్పిటల్ కి వెళ్లి ఓ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అత్యవసర సమయంలో రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉంది ప్రస్తుతం వేసవికాలం దగ్గరలో ఉండడం వలన బ్లడ్ బ్యాంకులో రక్తనిలు చాలా తక్కువ ఉండడం జరిగింది ముఖ్యంగా యువత అందరూ స్వచ్ఛందంగా వెళ్లి బ్లడ్ బ్యాంకు చేయాలని పిలుపునివ్వడం జరిగింది అలాగే నేను కూడా ప్రతి మూడు నెలలకు ఒకసారి తలసేమియా చిన్నారి లు మరియు డయాలసిస్ బాధ్యతలు సోషల్ మీడియా ద్వారా రక్తమవసరం ఉందని తెలిసిన వెంటనే వెళ్లి రక్తదానం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## పదవ తరగతి తెలుగు పరీక్షకు
## ఎనిమిది మంది గౌరహాజరు

**చౌడేపల్లి మార్చి 17 సూర్య న్యూస్:** మండలం లో పదవతరగతి పరీక్షా కేంద్రాలైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లి ఏ సెంటర్ లో 287 మంది విద్యార్థులకు గాను 284 మంది హాజరైనారని ముగ్గురు విద్యార్థులు మొదటి రోజే పరీక్షకు హాజరు కాలేదని,అలాగే అదే పాఠశాలలో బి. సెంటర్ లో 213 మంది విద్యార్థులకు గాను 208 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని,ఐదుగురు విద్యార్థులు పరీక్షకు గైరహాజరైనారని మండల విద్యాశాఖ అధికారి కేశవరెడ్డి తెలియజేశారు.

## నాటు సారా నిర్మూలనే ధ్యేయం


**ఆలూరు రూరల్ మార్చి 17 సూర్య న్యూస్:** నాటు సారా నిర్మూలన ధ్యేయంగా రాష్ట్ర మరియు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారులు పనిచేస్తున్నారని డిటిఎఫ్ సిఐ



రాజేంద్రప్రసాద్, ఎస్ఐ తేజ, క్షేత్ర గుడి సీఐ ఎం. రమాదేవి, ఆలూరు సిఐ లలితా దేవి, ఎస్సై నవీన్ బాబు తదితరులు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలను గుణంగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రామాలలో దాడులను నిర్వహిస్తున్నారని అన్నారు. ఇదే నేపథ్యంలో ఆలూరు సర్కిల్ పరిధిలోని ఓ వ్యక్తిని సోమవారం అరెస్టు చేసి ఆయననుండి కర్ణాటక టెట్రా ప్యాకెట్లను మరియు ఐదు లీటర్ల నాటు సారాను సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవోదయ 2.0 పథకాన్ని గూర్చి ప్రజలకు వివరించారు. ఒకరు నాటు సారా నిర్మూలన ధ్యేయంగా నాటు సారా తయారీదారులు వారి వృత్తిని వదిలి ఇతర పనులను చేసి కుటుంబ పోషణ చేసుకోవాలని సూచించారు. నాటు సారా తయారుచేసిన అమ్మిన నేరమేనని అలాంటి వారిపై రానున్న రోజులలో మరిన్ని పకడ్బందీ చట్టాలు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్
## తమ సమస్యల పరిష్కారం కోసం
## నిరసన కార్యక్రమం

**దేవరపల్లి మార్చి 17సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమం అసోసియేషన్ తమ న్యాయమైన సమస్యల పరిష్కారం



కోసం రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమం చేపట్టింది. దానిలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా శాఖ జిల్లా కలెక్టర్ శ్రీమతి పి ప్రశాంతి కీ సమస్యల తో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగింది. 12వ పి ఆర్ సి కమిషన్ నియమించి ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా 35% %× =% ప్రకటించాలని ,అడిషనల్ క్వాంటం ఆఫ్ ఇంక్రిమెంట్ 70 సంవత్సరాల కు 10% ,75 సంవత్సరాలు 15వ శాతం పాత పద్ధతిలో ఇవ్వాలని, 2018 జూలై నుంచి ఇవ్వవలసిన %ణ =% బకాయిలు, పిఆర్సి బకాయిలు వెంటనే నగదు రూపంలో చెల్లించాలని, ఈహెచ్ఎస్ కార్డులపై నగదు రహిత వైద్యం అందజేయాలనీ గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కోరుతూ వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ ద్వారా అందజేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు పల్లా సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు డిఆర్ బకాయిలు, పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. పిఆర్సి కమిషన్ వెంటనే నియమించి ఐఆర్ 35% ప్రకటించాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి బండి సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు ఎన్నో అనారోగ్య సమస్యలతో నిత్యం ఇబ్బంది పడుతున్నారు. ఆసుపత్రులకు వెళితే మెడికల్ రియంబర్స్మెంట్ లో వైద్యం చేస్తామంటున్నారు నగదు చెల్లించి వైద్యం చేయించుకునే పరిస్థితుల్లో చాలామంది ఉద్యోగులు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. కావున మాకు అన్ని ఆసుపత్రుల్లోనూ నగదు రహిత వైద్య చికిత్స చేసేలా ముఖ్యమంత్రి ఇతర అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పల్లా సత్యనారాయణ మూర్తి ప్రధాన కార్యదర్శి బండి సూర్య ప్రకాశరావు జిల్లా సహాధ్యక్షులు పిఎస్ ప్రసాద్ కోశాధికారి ఏ సుబ్బారావు జిల్లా ఉపాధ్యక్షులు కామేశ్వర శర్మ యెర్రమోతు ధర్మరాజు, దాసరి సాయిబాబా మరియు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అరకొర ఏర్పాట్లతో ప్రారంభమైన పది పరీక్షలు

**బెంచీలు లేక నేలపై పరీక్షలు రాసిన పదవ తరగతి విద్యార్థులు...నాడు బెంచీలు గుజిరీకి అమ్మారు**

**నేడు పదవ తరగతి విద్యార్థులకు నేలపై పరీక్షలు రాయిస్తున్నారు...పాఠశాల హెచ్ఎం నిర్లక్ష్యంతోనే నేల మీద పరీక్షలు అంటున్న..విద్యార్థుల తల్లిదండ్రులు**

**నేల మీద పరీక్షలు రాస్తున్న దృశ్యాలు మీడియాలో ప్రచారం కావడంతో రెండవ పరీక్షకు బెంచీలను ఏర్పాటు చేస్తామన్న విద్యాశాఖ అధికారులు**

**హొళగుంద మార్చి 17 సూర్య న్యూస్:** పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఈ నెల 17 నుంచి అనగా సోమవారం నుంచి







ఆరంభం అయ్యాయి. మండలకేంద్రం వ్యాప్తంగా హొలగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏ మరియు బి సెంటర్లు, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ పాఠశాల సెంటర్లుగా మొత్తం4 పరీక్షా కేంద్రాల్లో 606 మంది విద్యార్థులు పరీక్షలు రాయడానికి ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశామని చెప్పుకొచ్చారు.ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకూ పరీక్షలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 1 వరకూ పరీక్షలు జరుగుతాయి. అయితే ఈసారి ఏర్పాట్లలో లోపాలు కనిపిస్తున్నాయి. ఏ ఒక్క విద్యార్థి నేలపై కూర్చొని పరీక్షలు రాయకూడదని, ఒక బెంచీకి ఒక విద్యార్థి మాత్రమే ఉండాలి అని జిల్లా విద్యాశాఖ అధికారి కలెక్టర్ నిర్దేశాలున్నా... ఇద్దరు విద్యార్థులకు ఒక బెంచీ చొప్పున ఏర్పాటు చేశామని స్థానిక అధికారులు తెలిపారు. ప్రతి గదిలో 24 మంది విద్యార్థులు మాత్రమే ఉండాలి. 24 బెంచీలు ఏర్పాటు చేయాలి. 24 బెంచీలు ఏర్పాటు చేయడం సాధ్యం కాలేదంటున్న అధికారులు అక్కడక్కడా పరీక్ష హాల్లో ముగ్గురు విద్యార్థులకు రెండు బెంచీలు అమర్చారు.రెండు బెంచీలను కలిపారు.మరికొన్నిచోట్ల ఒక బెంచీకి ఇద్దరు విద్యార్థులు కూర్చొనేలా నంబర్లు అమర్చారు. పలు కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. అంతేకాకుండా పూర్తిగా రెండు పరీక్షా కేంద్రాల్లో అయితే అసలు బెంచీలే లేకుండా విద్యార్థులు నేల మీద కూర్చుని పరీక్షలు రాయడం జిల్లా మొత్తంగా సోషల్ మీడియాలో విషయం చక్కర్లు కొట్టింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు 10 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై అధికారుల తీరుపై మండిపడుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు గత నెల నుండి పరీక్షల కోసం ఎన్నో ఏర్పాట్లను చేసి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించిన స్థానిక అధికారులు మాత్రం ఉన్నతాధికారుల ఆదేశాలను పట్టించుకోకపోవడం వారి నిద్రావస్తకు నిదర్శనంగా మారిందని, విద్యార్థుల తల్లిదండ్రులు అటు విద్యార్థి సంఘాలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. అంతేకాకుండా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం నిర్లక్ష్యంతోనే ప్రస్తుతం విద్యార్థులు నేలపై పది పరీక్షలు రాయాల్సి వస్తుందని మరికొంతమంది హెచ్ ఎం తీరుపై ఆరోపణలు వెలిబుచ్చారు.

**నాడు బెంచీలు గుజిరీకి అమ్మారు... నేడు పదవ తరగతి విద్యార్థులకు నేలపై పరీక్షలు రాయిస్తున్నారు..** విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక హెచ్ఎంపై ఫిర్యాదు చేయటానికి గల కారణం ఏంటంటే గతంలోనే స్థానిక హెచ్ఎం స్థానికంగా ఉన్న పాఠశాలలోని బెంచీలను కారు చౌకగా పాత ఇనుప సామాన్ల వారికి విక్రయించారని గతంలోనే ఈ అంశంపై పలు పత్రికలు కూడా ప్రచురించాయని, అప్పట్లో పత్రికలు ప్రచురించిన విధంగా అదే బెంచీలను రిపేరు చేసి వాటిని ప్రస్తుతం వాడినట్లయితే సగం ఖర్చుతోనే బెంచీలు అన్ని తరగతులకు సరిపడేవని అయితే అప్పట్లో ఈ విషయంపై ఉన్నత అధికారులు పర్యవేక్షణ కరువు కావడంతో హెచ్ఎం నిబంధనలకు వ్యతిరేకంగా కొంతమేర ఖర్చు చేస్తే బెంచీలు రిపేరు అయ్యేవని ,వాటిని పక్కనపెట్టి ఏకంగా తుప్పు సామాన్ల వాడికి అమ్మటం ఎంతవరకు సమంజసమని ప్రస్తుతం నేల మీద పది పరీక్షలు రాస్తున్న విద్యార్థుల సమస్యలను చూసి వారి తల్లిదండ్రులు మరియు విద్యార్థి సంఘాలు హెచ్ఎం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఆయా సెంటర్ల పర్యవేక్షణ అధికారులు విద్యార్థుల వివాహాలు ఇలా...** మండల కేంద్రంలో స్థానిక హొళగుంద 'ఏ' సెంటర్ కు పంపపతి గౌడ్ చీఫ్ సూపర్ ఇన్టెండెంట్గా, ఇమామ్ హుసేని డిపార్ట్మెంటల్ ఆఫీసర్గా ఉంటూ 172 మంది విద్యార్థులకు గాను 165 మంది విద్యార్థులు హాజరవగా 7 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 'బి' సెంటర్ కు కబీర్ సాబ్ చీఫ్ సూపర్డెంట్, కే ఎల్ ఎన్ ప్రసాద్ డి ఓ గా ఉంటూ 174 మంది విద్యార్థులకు గాను 169 మంది హాజరవుగా 5 మంది విద్యార్థులు గైరహాజరయ్యారని, గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో రమణయ్య చీఫ్ సూపర్డెంట్, సుధాకర్ డి ఓ గా ఉంటూ 120 మంది విద్యార్థులకు గాను 118 మంది విద్యార్థులు హాజరై,2 గైర్హాజరయ్యారని,కేజీబీవీ పాఠశాలలో మొహమ్మద్ హుస్సేన్ చీఫ్ సూపర్డెంట్, అబ్దుల్ మునాఫ్ డి ఓ గా ఉంటూ 140 మంది విద్యార్థులకు గాను 139 మంది హాజరు కాగా ఒక్కరు గైర్హాజరు అయ్యారని మండల విద్యాశాఖాధికారి1, 2జగన్నాథం,సత్యనారాయణ లు తెలిపారు.

**పది పరీక్షల ఏర్పాట్లపై మండలంలో సర్వత్రా అసంతృప్తి...** మండలంలో పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లపై అధికారులు నిర్లక్ష్యం వహించారని సర్వత్ర అసంతృప్తి నెలకొంది. అంతేకాకుండా (ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్) వికలాంగ విద్యార్థుల కోసం ప్రత్యేక సదుపాయాలు కూడా చేయటంలో స్థానిక అధికారులు విఫలమయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నేతలు అంటున్నారు. అంతేకాకుండా రెండు సెంటర్లలో పూర్తిగా బెంచీలు లేకుండా ఉన్నా కూడా అధికారులు ఏం చేశారని ప్రశ్నిస్తున్నారు. నెలరోజుల ముందు నుండే ఏర్పాట్లు చేయాల్సిన అధికారులు మొదటి పరీక్ష రోజున పలు సోషల్ మాధ్యమాలలో ప్రసారం చేశాక, మరియు ఉన్నతాధికారుల దృష్టికి విషయం వెళ్లడంతో అప్పటికప్పుడు స్థానిక అధికారులు బెంచీల కోసం హడావుడి చేయటం చూస్తుంటే అధికారులకు ఎంత మాత్రం పది పరీక్షల పై శ్రద్ధ ఉందో ఇట్టే తెలుస్తోందని వాపోతున్నారు. వికలాంగ విద్యార్థులు "ఏ","బి", ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ పాఠశాల 4 సెంటర్లలో మొత్తం 11 మంది విద్యార్థులు వికలాంగులు ఉన్నారని వారికి ర్యాంపులు, మరియు ఇతర సదుపాయాలు కూడా చేయటంలో అధికారులు విఫలమయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు.

**రెండవ పరీక్షకు పూర్తిగా ఏర్పాట్లు చేసేందుకు చర్యలు చేపడతాం - ఎంఈఓ 1,2- జగన్నాథం ,సత్యనారాయణ**

పది పరీక్షలలో స్థానికంగా రెండు సెంటర్లలో బెంచీలు లేవని వాటిని స్థానిక హెచ్ఎం ఏర్పాటు చేయాలని అయితే ఆయన అరకొరగా సౌకర్యాలు చూపుతో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు వెళ్లారని నాలుగు సెంటర్లకు పూర్తిగా బెంచిలు ఏర్పాటు చేయలేకపోయామని, విషయం సోషల్ మీడియా మాధ్యమంలో, ఉన్నతాధికారుల దృష్టికి కూడా వెళ్లిందని అయితే రెండవ పరీక్షకు అన్ని బెంచీలతోపాటు సౌకర్యాలు కల్పిస్తాం. అలాగే పరీక్ష కేంద్రాల చుట్టూ భద్రత ఏర్పాట్ల నిమిత్తం పోలీసులు ఎస్ఐ బాల నరసింహులు తదితరులు 144 సెక్షన్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

### సాకే గోపాల్ 13 వర్ధంతి సందర్భంగా
## అన్నదాన కార్యక్రమం

**ధర్మవరం మార్చి 17 సూర్య న్యూస్** రజిని ట్రస్టు /రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో అనంతపురం దగ్గర ఆకు తోటపల్లికి చెందిన కీర్తిశేషులు సాకే గోపాల్ వర్ధంతి



సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సాకే వెంకటేష్ సహకారం తో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదా నము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు నాగరాజు మాట్లాడుతూ సాకే వెంకటేష్ సహకారంతో అన్నదానం చేయడం జరిగింది అభాగ్యులకు అన్నదానం చేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సమాజ సేవకులు జయశంకర మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు శంకర మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు9391553146, 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు జయశంకర. శంకర ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రక్షణే మా ప్రథమ కర్తవ్యం

**మైలవరం ఏసీపీ ప్రసాదరావు**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి17 సూర్యన్యూస్** ఎన్టీఆర్ జిల్లా లో మహిళల రక్షణ తమ ప్రథమ కర్తవ్యమని మైలవరం ఏసీపీ వై ప్రసాదరావు అన్నారు. మహిళల భద్రతను మెరుగుపరిచే



లక్ష్యంతో మైలవరం డివిజన్లో మైలవరం, జి కొండూరు, రెడ్డిగూడెం, తిరువూరు, విస్సన్నపేట, గంపలగూడెం, ఏ కొండూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో శక్తి టీములను ఏర్పాటు చేశారు.శక్తి టీములు పని చేసే విధానాన్ని సోమవారం మైలవరంలో జరిగిన కార్యక్రమంలో ఏసీపీ వివరించారు.7 టీములతో మహిళా రక్షణకు ప్రణాళిక ఏర్పాటు చేశామని ఏసీపీ తెలిపారు.ఈ టీములు మఫ్టీలో విధులు నిర్వహిస్తూ మహిళలు, చిన్నారులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటాయి. కాలేజీలు, పార్కులు, బస్టాండ్లు, ముఖ్య కూడళ్లలో నిఘా ఉంచి మహిళలపై జరిగే వేధింపులను అరికడతాయి.మహిళలకు అత్యవసర పరిస్థితుల్లో సహాయంగా నిలిచేందుకు శక్తి యాప్‌ను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఆపదలో ఉన్న మహిళలు, బాలికలు ఎస్ఓఎస్ కాల్ ద్వారా సహాయాన్ని పొందవచ్చు. శక్తి టీములు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని తగిన చర్యలు తీసుకుంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం సీఐ, మైలవరం ఎస్ఐ, రెడ్డిగూడెం ఎస్ఐ, మహిళా పోలీసులు, పోలీసులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో 394 మంది గైజుహాజరు

**ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు...గంట ముందు గానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు..క్షుణ్ణంగా తనిఖీ చేసి కేంద్రంలోకి పంపించిన సిబ్బంది**

**నంద్యాల మార్చి27 సూర్య న్యూస్:** పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి.సోమవారం తొలి రోజు పరీక్ష కావడంతో విద్యార్థులతో పాటు వెంట తల్లి తండ్రులు పిల్లలని తోడుకొని పరీక్ష కేంద్రాలకు రావడం జరిగింది.తొలిరోజు కావడంతో పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.30 గంటలకే విద్యార్థులు కేంద్రాలకు చేరుకున్నారు. 9 గంటలకు విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి పంపించారు. ఎటువంటి ఎలాక్ట్రానికి పరికరాలు లోపలికి అనుమతించలేదు. విద్యార్థులు తోటి విద్యార్థులు, తల్లితండ్రులు,ఉపాధ్యాయులు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. . పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమల్లో ఉంటుంది. విద్యార్థులు హాల్ టిక్కెట్లు చూపించి ఆర్టీసి బస్సుల్లో ఉచిత



ప్రయాణం పొందే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ప్రభుత్వ పరీక్షల విభాగం కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 3 నుంచి 9వ తేది వరకు పేపర్ మూల్యాంకనం జిల్లా కేంద్రాల్లో జరగనుంది. నంద్యాల జిల్లాలో రెగ్యులర్ టెన్త్ క్లాస్ విద్యార్థులు 24709 మంది ఉన్నారు. వీరిలో 24 384 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరు కాని వారు 324 మంది. అలాగే ప్రైవేటు విద్యార్థులు 198 మంది ఉండగా 120 మంది పరీక్ష హాజరు కాగా 70 మంది హాజరు కాలేదని నంద్యాల డిఈఓ పి జనార్ధన్ రెడ్డి తెలిపారు. సమస్యాత్మక పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక పోలీసు బలగాల ఏర్పాట్లు చేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### విచారణ జరిపి చట్టపరంగా

# న్యాయం చేస్తాం

**పోలీస్ స్పందనకు 75 ఫిర్యాదులు**

**నెల్లూరు మార్చి 17 సూర్య న్యూస్** ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానిక 75 ఫిర్యాదులు స్వీకరణ.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా యస్.పి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా యస్.పి. మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 75 ఫిర్యాదులు వచ్చాయి వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ఇలా ఉన్నాయి.వేదాయపాలెం పరిధికి వ్యక్తికి వాట్స్ యాప్ ద్వారా పరిచయమైన జ్యోతిర్నాద్ అనే వ్యక్తి సాఫ్ట్వేర్ జాబ్ ఇప్పిస్తానని నమ్మించి 2,10,000/- నగదు తీసుకొని మోసం చేసాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు. అదే ప్రాంతానికి చెందిన వెంకటరావు అనే వ్యక్తి బివి నగర్ లో స్టీల్ కంపెనీ పెట్టుకొని, డీజల్ మోటార్స్ ఇప్పిస్తానని నమ్మించి 4,20,000/- నగదు తీసుకొని మోటార్స్ ఇప్పించకుండా, నగదు ఇవ్వకుండా బెదిరిస్తున్నాడని విచారించి న్యాయం చేయాలని కోరారు.వేదాయపాలెం పరిధికి చెందిన వ్యక్తిని, తమిళనాడుకు చెందిన లక్ష్మీనారాయణ, రావి సెల్వం అనే ఇద్దరు వ్యక్తులు తమిళనాడులోని ఓ ప్రముఖ యూనివర్సిటీలో పి జి మెడికల్ సీట్ ఇప్పిస్తానని నమ్మించి 20 లక్షలు నగదు తీసుకొని సీటు ఇప్పించకుండా మోసం చేసారని, విచారించి న్యాయం చేయాలని కోరారు.బుచ్చి పరిధికి చెందిన వ్యక్తిని విజయవాడకు చెందిన రామకృష్ణ, దివ్య, జగిత్యాలకు చెందిన శ్రీనివాస్, రిజ్వాన, అస్సు అను వారు అబుదబేలో వర్కింగ్ వీసా ఇప్పిస్తానని, నెలకు 80 వేలు జీతం వస్తుందని నమ్మించి 2,70,000/- నగదు తీసుకొని, విజిటింగ్ వీసా ఇప్పించారని, తెలియక అక్కడికి వెళ్ళి ఇరుక్కుపోయనని, విచారించి, వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు.ప్రభుత్వ శాఖలోని కార్యాలయాలలో కాంట్రాక్ట్ బేసిస్ లో ఉద్యోగాలు ఇప్పిస్తానని అనంతసాగరం పరిధికి చెందిన ఇద్దరు వ్యక్తులను అదే ప్రాంతానికి చెందిన ఎస్ డి.ఖాజా మొహిద్దీన్ అనే వ్యక్తి నమ్మించి ఒకరి వద్ద 2,40,000/- మరొకరి వద్ద 3,22,000/- నగదు తీసుకొని మోసం చేసారని, విచారించి న్యాయం చేయాలని కోరారు. కలువాయి పరిధికి చెందిన వ్యక్తి, తన భార్య 5 నెలల నుండి కనిపించడంలేదని, హత్య చేసారేమో అని భయంగా ఉందని, ఆచూకీ కనుగొని అప్పగించాలని కోరారు.నెల్లూరు రూరల్ పరిధికి చెందిన వృద్దురాలిని చిన్న కొడుకు, కోడలు బాగోగులు చూసుకోవడం లేదని, ఇంటి నుండి వెళ్ళిపోవాలని బెదిరిస్తున్నారని టి పి గూడూరు పరిధికి చెందిన వృద్దుని తన కొడుకు కోడలు తన పేరు మీద ఉన్న ఆస్థి రాసివ్వాలని వేధిస్తున్నారని, నా వస్తువులు పగలగొట్టి, బట్టలు తగలబెట్టారని, విచారించి న్యాయం చేయాలని ప్రార్థించారు.అల్లూరు పరిధికి చెందిన వ్యక్తిని పక్కింటిలో ఉన్న సుమంత్ మరియు అతని తండ్రి పాత కక్షలను మనసులో పెట్టుకొని చిన్న వివాదం విషయంలో కొట్టి గాయపరచారని, ముద్దాయిలపై చర్యలు తీసుకోవాలని కోరారు.కోవూరు పరిధికి చెందిన మహిళను తన భర్త చనిపోగా, అత్తమామలు, ఆడపడుచు ఇంటి నుండి గెంటి వేసి, కనీసం డెత్, ఫ్యామిలీ సర్టిఫికేట్ కూడా ఇవ్వలేదని, అదేవిధంగా నవాబ్ పేట పరిధికి చెందిన మహిళను భర్త, అత్తమామలు వేధిస్తూ, కనీసం పిల్లల బాగోగులు చూసుకోవడం లేదని, కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబాన్ని చక్కదిద్దాలని కోరారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా యస్.పి. టౌన్ డి.ఎస్.పి సింధు ప్రియ , కావలి డి.ఎస్.పి శ్రీధర్ రూరల్ డిఎస్పి గట్టమనేని శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి బి వన్ సీఐ వెంకటేశ్వరరావు ఎస్ బి టు సిఐ శ్రీనివాసరెడ్డి ఆర్ ఐ వెల్ఫేర్ రాజారావు మరియు కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీలో కష్టపడిన వారికి పదవులు వరిస్తాయి

**హొళగుంద మార్చి 17 సూర్య న్యూస్:** పార్టీలో కష్టపడిన వారికే అధిష్టానం గుర్తించి పదవులను వరిస్తుందని అలాంటి వారికే గుర్తింపు ఉంటుందని వైకాపా మండల కన్వీనర్





షఫిఉల్ల అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం నుండి పార్టీకి కట్టుబడి పని చేసిన ఎం.ఇమ్రాన్ ఖాన్ కు వైకాపా మైనారిటీ రాష్ట్ర కమిటీలు చోటు దక్కటం, రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రటరీగా సింధువాళం కృష్ణయ్యకు మండల కేంద్రంలో హర్షించదగ్గ విషయమని అన్నారు. వైకాపాలో కష్టపడి పని చేసిన వారికి ఎల్లప్పుడూ అధిష్టానం గుర్తు పెట్టుకుంటుందని, అలాగే ఎమ్మెల్యే బి విరూపాక్షి ఇతర పార్టీ నాయకులకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ లో చోటు కల్పించుకున్న ఇమ్రాన్ ఖాన్, కృష్ణయ్య లు పార్టీ నాయకులకు ఎమ్మెల్యే బీవిరూపాక్షకి ముఖ్య నేతలకు అభివాదం తెలిపారు. పార్టీకి వెన్నుదన్నులా ఉండి అన్ని విధాలుగా పాటుపడతామని వారు అన్నారు.

# ప్రభుత్వానికి షాక్ ఇచ్చిన రైతులు

**కావలి ఆర్డీవో పై రైతులు ఫైర్**

**బలవంతంగా భూములు లాక్కుంటే చూస్తూ ఊరుకుంటామా**

**రామాయపట్నం పోర్టు అనుసంద పరిశ్రమల భూసేకరణపై ఆనెమడుగు గ్రామస్థుల ఆందోళన**

**మద్దతు పలికిన వ్యవసాయ కార్మిక సంఘాలు**

**కావలి మార్చి 17 సూర్య న్యూస్** ప్రభుత్వం ఎలాంటి సమాచారం లేకుండా, గ్రామసభలు నిర్వహించకుండా కాకినాడ ఇండస్ట్రీకి తమ భూములు ఇచ్చారని ఆర్డీఓ కార్యాలయం




ఆవరణంలో సుమారు 100 మందికి పైగా రైతులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. సోమవారం ప్రజా విజ్ఞప్తుల వేదిక కార్యక్రమంలోకావలి రూరల్ మండలం అనేమడుగు పంచాయితీ రైతులు ఆర్డీవో కార్యాలయాన్ని అన్ని పార్టీల రైతులతో కలిసి కావలి ఆర్డిఓ కార్యాలయం నందు ధర్నా నిర్వహించారు అనంతరం ఆర్డిఓ ను కలిసి వినతి పత్రం అందజేశారు . పలువురు రైతులు మాట్లాడుతూ ఏడాదికి మూడు పంటలు పండే తమ వ్యవసాయ భూములను ప్రభుత్వానికి ఇచ్చే ప్రసక్తే లేదంటూ తేల్చి చెప్పారు తమ భూములను బలవంతంగా లాక్కోవాలని చూస్తే ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణ త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని రైతులు తెలిపారు. ఎక్కడైనా రైతులకు అండగా నిలబడాల్సింది పోనిచ్చి ధాన్యం పండించే రైతుల భూములను కంపెనీలకి దారాదత్తం చేయటానికి మనసు ఎలా వచ్చింది మీకు అంటూ మండిపడ్డారు రైతు అనేవాడు పంట పండించకపోతే మీరు ఎలా తింటారు అంటూ పలువురు మండిపడ్డారు కంపెనీల ద్వారా ఆహారాన్ని తింటారా అంటూ పలువురు వ్యంగ్రస్త్రాలు సంధించారు. ఆర్డీవోకు తెలియకుండా డిక్లరేషన్ నోటీసులు ఏ విధంగా అందజేస్తారు. అంటూ పలువురు రైతులు మండిపడ్డారు ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నాము కానీ తమ భూములను కంపెనీలకి ఇచ్చేది లేదని తెలిసి చెప్పారు .ఇక నైనా ఉన్నత అధికారులు స్థానిక ఎమ్మెల్యే దీనిపై దృష్టి సాధించలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు మరింత విస్తృత ఏర్పాట్లు

**మద్దతు ధర కంటే తక్కువకు కొంటే దళారులు, మిల్లర్లపై కేసులు**

**కొనుగోలు కేంద్రాల్లో సరిపడ గన్నీ బ్యాగులు, జీపీఎస్ వాహనాలు..రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**రైతులకు సమస్యల పరిష్కారానికి కంట్రోలు రూం నెంబరు 8520879979 : జాయింట్ కలెక్టర్ కార్తీక్**

**నెల్లూరు మార్చి 17 సూర్య న్యూస్** జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు మరింత విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ చెప్పారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాలులో ధాన్యం సేకరణపై జేసీ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటుచేసిన 300 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటివరకు సుమారు 11వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, హెల్పర్లను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. జిల్లా, మండల, గ్రామస్థాయిలో అధికారులు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ అన్ని ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారన్నారు. మద్ధతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఎవరైనా రైతులను ప్రలోభపెట్టి తక్కువ ధరకు కొనుగోలు చేస్తే వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నామని చెప్పారు. కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఇబ్బందులు ఉండకూడదని మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి అమలు చేసేందుకు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. 25వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి 40కోట్ల మేర మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీలు అందజేసి వున్నారని, ఈ విషయంలో రైతులు ఎలాంటి అపోహలు చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. 3.50 లక్షల గన్నీబ్యాగులు అందుబాటులో వున్నాయని, ధాన్యం సేకరణ ఎక్కువగా వున్న కేంద్రాల్లో గన్నీ బ్యాగులను ముందుగా సిద్ధం చేసి ఉంచుతున్నట్లు చెప్పారు. లారీ, ట్రాక్టర్ అసోసియేషన్లతో సంప్రదించి ప్రస్తుతం ప్రభుత్వం అనుమతించిన రేట్ల మేరకు వాహనాలు సిద్ధం చేసినట్లు చెప్పారు. 250 లారీలు ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించేందుకు ఏర్పాటుచేశామని, ఇవి ఎట్టిపరిస్థితిలో జిల్లా దాటివెళ్లకుండా పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. వాహనాలను పర్మినెంట్ జిపిఎస్ కాకుండా టెంపరరీ మాగ్నటిక్ జీపీఎస్ను ఏర్పాటు చేసేందుకు ఏజెన్సీని ఎంపిక చేసినట్లు చెప్పారు. దీంతో జీపీఎస్ వాహనాల సమస్య పూర్తిగా పరిష్కారమవుతుందన్నారు. మన జిల్లాలో ధాన్యం కొనుగోలుకు ప్రకాశం జిల్లా నుంచి 10మంది రైసుమిల్లర్లను కొనుగోలు కేంద్రాలకు అనుసంధానించినట్లు చెప్పారు. ఈ మిల్లుల నుండి ఒక్కొక్క మిల్లుకు 500 మెట్రిక్ టన్నులు సేకరించేలా ప్రతిరోజూ 5000 మెట్రిక్ టన్నుల లక్ష్యం పెట్టుకున్నట్లు చెప్పారు. ఇంకా ఇతర జిల్లాల నుంచి ఆసక్తి గల మిల్లర్లను అనుసంధానిస్తామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 నుంచి 48 గంటల్లోనే డబ్బులను కూడా ప్రభుత్వం రైతుల ఖాతాలకు జమచేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 50శాతం కోతలు పూర్తయ్యాయని, మరో రెండువారాల్లో మరో 50శాతం కోతల పూర్తికానున్న నేపథ్యంలో రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా వుందని చెప్పారు. రైతులకు సంపూర్ణ సహకారం అందిస్తూ కొనుగోలు కేంద్రాల్లో పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, రైతులందరూ దళారుల ప్రలోభాలకు లొంగకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో కొనుగోళ్లకు సంబంధించి రైతుల సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూం నెంబరు 8520879929ను ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి అంకయ్య, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ అర్జున్‌రావు పాల్గొన్నారు.

## పిల్ల కాలవకు నీరు విడుదల

**దేవనకొండ మార్చి 17 సూర్య న్యూస్:** హంద్రీనీవా కుడి కాలువకు పందికోన రిజర్వాయర్ నుండి కుడి కాలువకు నీరు వదలడం జరిగింది.అని రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు




తెలుసుకున్న టిడిపి సీనియర్ నాయకులు బడి గింజల రంగన్న,ఆకుల వీరేష్, మలకన్న, రాజాసాహెబ్, సర్పంచ్ మాల బండ్లయ్య హంద్రీనీవా అసిస్టెంట్ ఇంజనీర్ (AE) ఫోన్ చేసి రైతులు ఇబ్బందులు గురించి మరియు గద్దరాళ్ల మారమ్మ దేవరా సందర్భంగా హంద్రీనీవా నీరుని ఒక వారం రోజులు పాటు వదలాలని చెప్పగా,వెంటనే స్పందించిన అధికారులు వారం రోజులు పాటు రిజర్వాయర్ లో వున్నా నీరుని వదలడం జరుగుతుందని చెప్పడం జరిగింది. కావున రైతులందరూ తను వేసుకున్న పంటలను వేరుశనగ,మిరప మొక్కజొన్న, కూరగాయ పంటలు నీరు కట్టుకొని పంట దిగుబడులు కోతలు చేసుకోవాలని చెప్పడంతో రైతులు ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. పి. సుదర్శన్, టీ.మురళి నీరు వదలడం తో హర్షం వ్యక్తం చేయడం జరిగింది. అని పేర్కొన్నారు.

### కండక్టర్ ప్రసాద్ కథకి మరో...

# ఉన్నత పురస్కారం

**గోపాలపురం మార్చి 17 సూర్య న్యూస్:** విశాలాక్షి సాహిత్య మాసపత్రిక నిర్వహించిన మినీ కథల పోటీలో ప్రసాదరావు రాసిన 'మానవ మృగం' కథ బహుమతికి




ఎంపికైంది.ఆదివారం నెల్లూరులోని టౌన్ హాల్ లో జరిగిన సన్మాన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా కౌలూరి ప్రసాదరావుకి ఘన సత్కారం చేశారు.కన్నుల పండువుగా జరిగిన ఈ కార్యక్రమానికి అమరావతి కృష్ణారెడ్డి అధ్యక్షతన సన్మాన సభ నిర్వహించారు.విశిష్ట అతిథిగా మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరి డాక్టర్. ఎ.విద్యాసాగర్ పాల్గొన్నారు.ప్రత్యేక అతిథిగా కవి, రచయిత ఎం.వి.రామిరెడ్డి పాల్గొని విశాలాక్షి తరపున పబ్లిషర్ క్రోసూరు రత్నం ,ఎడిటర్ ఈతకోట సుబ్బారావు మూడు విభాగాల్లో బహుమతులు ప్రకటించారు. జడపల్లె పెంచలయ్య,సుబ్బమ్మ స్మారక కథల పోటీ,సి.వి.ఎస్.మహేశ్వర్ స్మారక మినీకథల,కవితల పోటీ,కొమర్రాజు వెంకట మోహనరావు,పద్మావతి గార్ల స్మారక కథల పోటీల విజేతలు పురస్కారాలు అందుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం, వేళ్ళచింతలగూడెం గ్రామానికి చెందిన డాక్టర్ కౌలూరి ప్రసాదరావు,జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపోలో కండక్టరుగా పనిచేస్తున్న విషయం విదితమేతన ఉద్యోగ వృత్తి ధర్మం నిర్వర్తిస్తూనే, ప్రవృత్తులైన సాహిత్యమూ,చదరంగంలో విశేష కృషి చేస్తున్న ప్రసాదరావుపై గ్రామస్థులు, సహోద్యోగులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.మరిన్ని అవార్డులు, సన్మానాలతో ఉన్నత శిఖరాలని అధిరోహించాలని అభినందనలు తెలిపారు.

### భూ పుత్రుల ప్రగతి సోపానాలు

# రైతు రథాలు

**రైతు రథం పునరుద్ధరణకు ప్రభుత్వ విప్ కాలవ విజ్ఞప్తి**

**రాయదుర్గం మార్చి 17 సూర్య న్యూస్** రైతు అవసరాలకు అనుగుణంగా మండలానికి 50 రైతు రథాలు (ట్రాక్టర్స్) మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు విన్నవించారు. రాష్ట్ర అసెంబ్లీలో సోమవారం రైతు



సమస్యలపై ఆయన మాట్లాడుతూ... 2014-19 టిడిపి పాలనలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు అధిక ప్రాధ్యాన్యత ఇచ్చా మన్నారు. రైతుల సౌకర్యార్థం 113 పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. తరువాతి వైకాపా ప్రభుత్వం వాటిని పక్కనపెట్టి రైతాంగానికి తీరని ద్రోహం చేసిందని విమర్శించారు. మైక్రో ఇరిగేషన్ కింద డ్రిప్, స్ప్రింక్లర్లపై కేంద్రం సబ్సిడీ రూపంలో ఇచ్చిన నిధులు కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. దీనివల్ల తక్కువ వర్షపాతమున్న రాయలసీమ ప్రాంత రైతులు ఎక్కువ నష్టపోయారని వివరించారు. పండ్ల తోటల సాగుపై ఎక్కువ ఆధారపడ్డ సీమ రైతులు సాగునీటి కొరత వల్ల డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవసారం చేస్తూ వస్తున్నారన్నారు. అనంతపురం జిల్లా ప్రజానీకం ఇబ్బందులు గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు 10 ఎకరాలున్నా సరే నిబంధనలు సడలిస్తూ సామాజిక ఫించన్ మంజూరు చేయించారని హర్షం వ్యక్తం చేశారు. సీమ అనావృష్టి పరిస్థితులను గుర్తించి పది ఎకరాల మెట్ట కంటే ఎక్కువున్న రైతులకు కూడా నిబంధనలు సడలించి 90శాతం డ్రిప్ అమలు చేయాలని సంబంధిత మంత్రికి కాలవ విజ్ఞప్తి చేశారు.రైతు రథం పునరుద్ధరణ కూటమి ప్రభుత్వం అధికారంలో రావడం, రైతు బాంధవుడిగా పేరుపొందిన చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావడంతో పాత పథకాలు పునరుద్ధరింప బడతాయనే విశ్వాసం రైతుల్లో నెలకొందన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, యాంత్రికరణను ముఖ్యమంత్రి ఎంతగానో ప్రోత్సాహిస్తూ వస్తున్నారన్నారు. ముఖ్యంగా 2014- 19 టిడిపి పాలనలో "రైతు రథం" పథకం ద్వారా సబ్సిడీ పై ట్రాక్టర్లు పంపిణీ చేశామన్నారు. తిరిగి ఈ పథకాన్ని పునరుద్ధరించి వచ్చే వార్షిక సంవత్సరం నుండి మండలానికి కనీసం 50 ట్రాక్టర్లు మంజూరు చేయాలని కోరారు.

## పేద ముస్లింలకు దుస్తులు పంపిణి

**ప్యాపిలి మార్చి 17 సూర్య న్యూస్ :** హైదరాబాదు కు చెందిన ఇస్మాయిల్, ఆయన కుమారుడు జాకీర్ ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా పేద ముస్లింలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అదేవిధంగా సోమవారం స్థానిక జామియా



మసీదు లో రూ. 70 వేల రూపాయలతో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.జామియా మసీదు అధ్యక్షుడు మస్తాన్ ఖాన్, సెక్రటరీ మహబూబ్ సాహెబ్, టీడీపీ నాయకుడు ఖాజా పీర్, హాఫీజ్ మహబూబ్ సాహెబ్ తదితరుల చేతుల మీదుగా చీరలు, పింఛన్లు పంపిణీ చేశారు. 25 మందికి పించన్లు, పండుగ ఖర్చుకు ఆర్థిక సాయం, చీరల పంపిణీ చేశారు.30 మంది మదరసా బాలురకు దుస్తులు, 25 మంది బాలికలకు స్కార్ఫ్ లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహబూబ్ భాష తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ వేదికగా పీఎంజే జూవెల్స్ నూతన స్టోర్ ప్రారంభం

**కొత్త అవుట్‌లెట్‌ను ప్రారంభించిన కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండ బాబు**

**కాకినాడ బ్యూరో మార్చి17సూర్య న్యూస్** : దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రియమైన ఫైన్ జ్యువెల్లరీ బ్రాండ్ అయిన పీఎంజే జ్యువెల్స్ కాకినాడలో తన కొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండ బాబు) తో పాటు ఆంధ్రా బిజినెస్ హెడ్ హైదర్ అలీ, పీఎంజే జ్యువెల్స్ క్లస్టర్ మేనేజర్ షేక్ గాలి షరీఫ్, పీఎంజే జ్యువెల్స్ కాకినాడ స్టోర్ హెడ్ పెద్దోజు శేషగిరి కూడా ఈ అవుట్‌లెట్‌ను ప్రారంభించారు. ఈ ఎలైట్ షోరూమ్ నమ్మకమైన పీఎంజే కస్టమర్లతో నిండిపోయింది. ఈ సందడితో ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. కాకినాడ కస్టమర్ల విభిన్న అభిరుచులను, ఆభరణాల సాంగిత్యాన్ని తీర్చడానికి స్టోర్ జాగ్రత్తగా క్యూరేట్ చేయబడింది. ముఖ్యంగా వజ్రాలు, బంగారం విలువైన స్టోన్స్ తో సహా విస్తృత శ్రేణి డిజైన్‌లను అందిస్తుంది. పీఎంజే యొక్క అత్యుత్తమమైన ఇంతకు ముందు చూడని డిజైనర్ ఆభరణాలు, హస్తకళ సృజనాత్మక ఆభరణాలు, వివాహ ఆభరణాలతో పాటు అన్ని వేడుకలకు అనువైన తేలికైన వస్తువులు ఈ సేకరణలో ప్రదర్శించబడతాయి. తాజాదనంతో అత్యుత్తమమైన గతంలో ఎరుగని డిజైనర్ డైమండ్ బ్రైడల్ ఆభరణాల అద్భుతమైన శ్రేణిని అందిస్తామని స్టోర్ హామీ






ఇచ్చింది. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమడి వెంకటేశ్వర రావు (కొండ బాబు) మాట్లాడుతూ "పీఎంజే జ్యువెల్స్‌ను కాకినాడలోకి విస్తరించడం ఆనందంగా ఉంది. ఆభరణాలను నాణ్యత, హస్తకళ పట్ల వారి నిబద్ధత ప్రశంసనీయం. ఈ కొత్త స్టోర్ కాకినాడతో పాటు చుట్టుపక్కల ప్రజలకు ఆభరణాల షాపింగ్ అనుభవాన్ని మరింత పెంచుతుందని నేను నమ్ముతున్నాను" అని అన్నారు. పీఎంజే జ్యువెల్స్ క్లస్టర్ మేనేజర్ షేక్ గాలి షరీఫ్ మరియు కాకినాడ స్టోర్ హెడ్ పెద్దోజు శేషగిరి తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ "పీఎంజే జ్యువెల్స్ ప్రసిద్ధి చెందిన వ్యక్తిగత ఎంపికలకు అనువైన ఆతిథ్యాన్ని అనుభవించడానికి మేము ప్రతి ఒక్కరినీ స్వాగతిస్తున్నాము. కాకినాడలోని మా కొత్త స్టోర్ పీఎంజే జ్యువెల్స్ సంవత్సరాలుగా నిర్మించిన వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది" అని అన్నారు. ఈ కొత్త స్టోర్ పీఎంజే జ్యువెల్స్ విస్తృత విస్తరణలో భాగం ఇందులో దక్షిణ భారతదేశంతో పాటు యు ఎస్ ఏ అంతటా తన ఉనికి పొందించుకుంది. పీఎంజే జ్యువెల్స్‌లోని డిజైన్‌లు భారతీయ స్వర్ణకారుల అద్భుతమైన కళాత్మక నైపుణ్యాలను ప్రదర్శిస్తాయి. ప్రారంభోత్సవం సందర్భంగా స్టోర్‌ను సందర్శించిన పీఎంజే యొక్క విశ్వసనీయ కస్టమర్లు, ప్రదర్శనలో ఉన్న కొత్త డిజైన్‌లను అన్వేషించడానికి ఆస్వాదించడానికి ఆసక్తి చూపించారు.

# వలస వాదులకు తెదేపాలో చోటు లేదు

**పార్టీలో కష్టపడ్డ వారికే ప్రాధాన్యతనివ్వాలి - మండల తెదేపా కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య**

**హొళగుంద మార్చి 17 సూర్య న్యూస్:** మండలంలోని తెలుగుదేశం పార్టీలో వలసవాదులకు చోటు కల్పించకూడదని మండల తెదేపా కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, సీనియర్ నాయకులు ఈ



గోవింద గౌడ్, అబ్దుల్ సుభాన్, మాజీ కన్వీనర్ వీరన్న గౌడ్, తదితరులు అన్నారు. ఈ సందర్భంగా వారు కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి నాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీలో పని చేసిన కార్యకర్తలకు వలసవాదుల నుండి ఇబ్బంది తలెత్తనుందని అలాంటివారిని కార్యకర్తల అంగీకారం లేకుండా పార్టీలో చేర్పించుకోవడం కార్యకర్తల మనోభావాలను దెబ్బ తీసిన వారవుతారని అన్నారు. అంతేకాకుండా పార్టీ గడ్డు కాలంలో ఉన్నప్పుడు తమపై కేసులను బనాయించుకొని పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన కార్యకర్తలను ప్రస్తుతం పట్టించుకోకపోవడం కార్యకర్తలకు కించపరచటం లాంటిదని అన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు సైతం వలసవాదులతో పార్టీలను అభివృద్ధి పరచటం ఉన్న కార్యకర్తలను పక్కన పెట్టడం లాంటిదని అందుకే వలసవాదులు తమ పార్టీలోకి రాకూడదని అన్న విషయాన్ని నెమరు వేసుకున్నారు. ఇప్పటికైనా స్థానిక నేతలు తమ స్వార్థ రాజకీయ లాభం కోసం పార్టీలో అంతర్మథన చర్యలకు పాల్పడటం సరికాదని సూచించారు. దీనివల్ల పార్టీలో నిజంగా పనిచేసిన కార్యకర్తకు హాని కలుగుతుందని ఈ విషయాన్ని అందరూ గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఎస్.పంపాపతి,ఎర్రిస్వామి, దిడ్డి వెంకటేష్, మోయిన్,డీలర్ అంజి, సూరన్న, కరూర్ పీరన్న,జంబాపురం బసవ,దిడ్డి నాగప్ప, బేల్దారు హుస్సేన్ పీరా, తిక్క స్వామి, జనసేన నాయకులు అశోక్,వీరేష్, శీను, చిన్న, బిజెపి ప్రసాద్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీ కోసం

**ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో త్వరితగతిన పరిష్కరిస్తాం: ఆర్డీవో కృష్ణ నాయక్**

**రాజమహేంద్రవరం ( సిటీ) మార్చి17సూర్య న్యూస్** ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయి లో న్యాయం చెయ్యాలని ఆర్డీఓ ఆర్.



కృష్ణ నాయక్ సూచించారు.సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం లో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ - మీ కోసం" వేదిక లో వచ్చిన అర్జీలను డివిజన్ స్థాయి అధికారులతో కలసి ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ "పి జి ఆర్ ఎస్ - మీ కోసం" ద్వారా ప్రజల నుంచి ఈరోజు ఐదు అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించడం, నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి దరఖాస్తుదానికి సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవడం ముఖ్యం అని అధికారులకు సూచించారు. రాజమహేంద్రవరం రూరల్ గ్రామానికి చెందిన పి శ్రీనివాసు తన భూమిని సరిహద్దులు దాటి ఆక్రమించుకున్నారని అట్టి వారిపై చర్యలు తీసుకోవాల్సినదిగా కోరుతూ దరఖాస్తు చేసుకొని ఉన్నారు.బొమ్మూరు గ్రామానికి చెందిన ఎన్. భాగ్యలక్ష్మి అనే మహిళ తన భూమిని ఆక్రమించారని, తన భూమిని తనకు ఇప్పించవలసినదిగా దరఖాస్తు నందు కోరి ఉన్నారు.బిక్కవోలు గ్రామానికి చెందిన ఎన్. రత్నకుమారి అనే మహిళ తన భూమికి ఉన్న సరిహద్దు రాళ్ళను తీసివేసి తన భూమిలోనికి వచ్చి ఆక్రమించుకున్నందున ఈ సర్వే చేసి తన భూమిని తనకి ఇప్పించవలసినదిగా దరఖాస్తు నందు కోరి ఉన్నారు. కూనవరం గ్రామానికి చెందిన ఎం. గోపాల్ రావు అనే వ్యక్తి తన భూమి సర్వే నెంబరు తప్పుగా వచ్చినందున సరి చేయవలసినదిగా కోరుతూ దరఖాస్తు ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ శాఖపరంగా

# సమగ్ర నివేదిక అందజేయాలి

**క్లుప్తంగా సమగ్రంగా నివేదిక ప్రణాళికలతో కూడి సిద్ధం చేయాలి**

**నిర్దేశించిన ప్రధాన పనితీరు సూచికల వివరాలతో కూడి నివేదిక: జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**


**రాజమహేంద్రవరం (సిటీ) మార్చి 17 సూర్య న్యూస్:** కలెక్టర్ల కాన్ఫరెన్స్ నేపథ్యంలో జిల్లాలోని 38 ప్రాధాన్యత శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలు, ఆయా శాఖల కార్యకలాపాల్లో భాగంగా రాష్ట్ర



స్థాయిలో, జిల్లా స్థాయిలో నిర్దేశించిన ప్రధాన పనితీరు సూచికలను అను సరించి నివేదికలు సిద్దం చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. స్థానిక కలక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం కలెక్టర్ల కాన్ఫరెన్స్ నేపథ్యంలో జిల్లా అధికారులకి జిల్లా కలెక్టర్ సూచనలను జారీ చేయడం జరిగింది ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ప్రతి శాఖకు సంబంధించి రాష్ట్ర జిల్లా స్థాయిలో నిర్దేశించిన ప్రధాన పనితీరు సూచికల ఆధారంగా సమగ్ర నివేదికలను సిద్ధం చేయాలన్నారు. ఇందుకు సంబంధించి నిర్ణీత పట్టికలను ఆయా శాఖాధిపతులకు పంపడం జరిగిందని వాటిలో నివేదికలు సిద్ధం చేసి మంగళవారం సమీక్ష చేసే సమయానికి అందజేయాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నిర్వహించే కలెక్టర్ల సమావేశంలో విశ్లేషించే అంశాల ఆధారంగా జిల్లా శాఖల అధికారులకు నిర్దేశించిన సంక్షేమ అభివృద్ధి పథకాలు సంబంధించి సమగ్ర నివేదికను సిద్ధం చేయాలన్నారు. నివేదికలను సమర్పించే క్రమంలో ప్రాధాన్యత అంశాలు వాటిని అమలుపరిచే విధానం సంబంధించి నివేదికల సమకలియక తప్పనిసరి అని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రాధాన్యత కార్యక్రమాల అమలు తీరు, అందుకు క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన ప్రణాళికల ఆధారంగా నివేదిక సిద్ధం చేయాలన్నారు. జిల్లా స్థాయిలో వివిధ శాఖల పరిధిలో దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్న అంశాలపై కూడా నివేదికను పిపిటీ లో పొందు పరచడం ముఖ్యం అన్నారు. సంక్షిప్తంగా, సమగ్రంగా, స్పష్టత కలిగి నివేదికల రూపకల్పన చెయ్యాలని కలెక్టర్ ప్రశాంతి వివరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పాలసీ నిర్ణయం తీసుకోవలసిన అంశాలు, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయవలసిన నిధులు అనుమతులు తదితర అంశాల తో కూడి సమగ్ర నివేదిక రూపొందించాల్సి ఉందన్నారు.ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు సంక్షేమ పథకాల అమలు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన ప్రధాన పనితీరు సూచికలు ఆధారంగానే నివేదిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొంటూ, చెప్పవలసిన విషయం ఖచ్చితత్వం కలిగి ఉండాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డిఆర్ఓ టి సీతారామమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ( గెయిల్ )ఎం రాజా రమేష్ ప్రేమ్ కుమార్, ఎస్ డి సి (ఓ ఎన్ జీ సీ) పి భాగ్యవతి, సిపిఓ ఏ అప్పలకొండ, డి ఎన్ డి ఓ లు పి. వీణా దేవి, ఏ. స్లీవా రెడ్డి , ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆదికవి నన్నయ హెల్త్ సెంటర్ అభివృద్ధికి 15 లక్షలు విరాళం

**తూర్పుగోదావరి /రాజానగరం మార్చి 17 సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి తోట హరిబాబు జ్ఞాపకార్థం వారి కుమారుడు డా.తోట సుబ్రహ్మణ్యం రూ. 15 లక్షలు విరాళంగా ప్రకటించినట్లు వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. కాకినాడ కు




చెందిన ఎలైట్ నేచురల్ ఆయిల్స్ అండ్ ఫ్యూయెల్స్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ టి.సుబ్రహ్మణ్యం సోమవారం ఆదికవి నన్నయ యూనివర్సిటీలో జరిగిన అంత ర్జాతీయ సెమినార్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ తో విశ్వవిద్యాలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఆయన చర్చించారు. యూనివర్సిటీలోని హెల్త్ సెంటర్ అభివృద్ధికి తన వంతు సహాయంగా రూ. 15 లక్షలు విరాలంగా ఆయన ప్రకటించారు. దీనిపై వీసీ స్పందించి అంతర్జాతీయ సదస్సులో సుబ్రహ్మణ్యం దాతృత్వాన్ని ప్రశంసించారు. అతిథిగా వచ్చిన సుబ్రహ్మణ్యం రూ. 15 లక్షలు విరాళంగా ప్రకటించడం గొప్ప విషయం అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీలోని హెల్త్ సెంటర్ ను విస్తరించి అభివృద్ధి చేయడానికి ఈ నిధులు ఉపయోగిస్తామన్నారు. మనకు ఉన్న దానిలో గుప్పెడు ఇతరులకు ఇస్తే దేవుడు మనకు మరింత ఇస్తారని చెప్పారు. సుబ్రహ్మణ్యం మంచి మనస్సుకు విశ్వవిద్యాలయం తరుపున ఆయన్ను సన్మానించి వీసీ అభినందించారు.

# మండలం లో డయేరియా గ్రామాలలో కలక్టర్, ఎమ్మెల్యే పర్యటన

**జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి,ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు**

**గోపాలపురం మార్చి 17 సూర్య న్యూస్:** మండల పరిధిలో డయేరియా కేసులు అదుపులో ఉన్నాయని ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, క్షేత్రస్థాయిలో తగిన వైద్య బృందాలను అందుబాటులో ఉంచి ఇంటింటి సర్వే చేపట్టడం జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తెలిపారు. సోమవారం మండలంలో గోపాలపురం, పెద్ద గూడెం తదితర గ్రామాల్లో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు, ఆర్డీవో రాణి సుస్మిత, డి ఎమ్ హెచ్ వో డా కె వెంకటేశ్వర రావు, డిసిహెచ్ఎస్ డా ఎన్వి పద్మశ్రీ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్సీ బీవీ గిరి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి శాంతామణి,ఇతర వైద్య ఆరోగ్య, రెవెన్యు, ఆర్డబ్ల్యుఎస్ , పంచాయతి రాజ్, శాఖల జిల్లా స్థాయి అధికారులు , స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వాతావరణ పరిస్థితులు మార్పులు ఎక్కువ ఉష్ణోగ్రత వేడి తదితర కారణాలతో గోపాలపురం మండల పరిధిలో పలు గ్రామాల్లో పలు చోట్ల నివసించే నివాసితులు డయేరియా బారిన పడిన వారికిచికిత్స అందిస్తున్నారు. 25 మంది చికిత్స పొందగా, 20 మంది ని డిశ్చార్జ్ చేశామన్నారు. సోమవారం నాలుగు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. హాస్పటల్లో 9 మంది చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. అనుమానస్పద డయారియా కేసులను గుర్తించేందుకు ఇంటింటి సర్వేను చేపడుతున్నట్లు తెలిపారు. డయేరియా ప్రభలడానికి కు గల కారణాలను తెలుసుకోవడం జరుగుతుందని వారి రక్త నమూనాను , స్టూల్



నమూనా లని ల్యాబ్ లకు పంపి పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. వివిధ వైద్య బృందాలు ఇంటింటి సర్వే చేపట్టి డయేరియా తీవ్రత ను అంచనా వేస్తున్నట్లు తెలిపారు. అక్కడ అక్కడ సులు నమోదు అవ్వడం తమ దృష్టికి వచ్చిందని ప్రస్తుతం పరిస్థితి పూర్తి అదుపులో ఉందన్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో వాటర్ ట్యాంకులు స్టోరేజ్ ప్రాంతాలను క్లోరినేషన్ చేశామని, సోమవారం మరో దఫా క్లోరినేషన్ చేయించామన్నారు. ప్రజలకు అవసరమైన ఓ ఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచామన్నారు.ఇంతే ఎక్కువ స్థాయిలో డయేరియా కేసు నమోదు పై మూల కారణం తెలుసుకునే దిశగా జిల్లా యంత్రాంగం క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటుందని కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు.గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాత్రికేయులతో మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని అంచనావేయడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి మెరుగైన వైద్య చికిత్స అందించేలాగా తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎండలు తీవ్రత పొగాకు సాగు నేపథ్యం తదితర కారణాలవల్ల ప్రజలు డయేరియా కు గురైనట్లు ప్రాథమిక రావడం జరిగింది అన్నారు. డయోరియా రావడంపై పూర్తిస్థాయిలో తగు కారణాలను తెలుసుకునేందుకు అధికారులు బృందం నమూనాలను సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇందుకోసం పది వైద్య బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల పరిధిలోని గోపాలపురం , పెద్దగూడెం, ఉప్పర గూడెం , పెద్దాపురం, వెల్ల చింతలగూడెం, చిట్యాల , అన్న దేవరపేట గ్రామాలలో ఈ డయేరియా కేసులు నమోదయ్యాయి అని పేర్కొన్నారు. ప్రస్తుతం 9 మంది వైద్య సేవలు పొందుతున్నారని వారితో మాట్లాడటం జరిగిందని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. నీటి కాలుష్యం, భూగర్భ జలాల కాలుష్యం, శాంపిల్స్ టెస్ట్ చేసి వాస్తవ వివరాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పరిస్థితి అదుపులోకి వచ్చేవరకు అధికారులు క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉండి వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే వెంకట రాజు తెలిపారు.

## గుర్తుతెలియనివాహనం ఢీకొని వృద్ధుడు మృతి

**గోపాలపురం మార్చి 17 సూర్య న్యూస్:** గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధుడు మృతి చెందినట్లు ఎస్సై కే సతీష్ కుమార్ తెలిపారు. సోమవారం పోలీసులు చెప్పిన వివరాలు ప్రకారం సోమవారం రాత్రి 10.35 గంటలుకు మృతుడు ఆయన కొవ్వూరి నాగిరెడ్డి తండ్రి సత్తి రెడ్డి తన ఇంటి వద్ద నుండి గోపాలపురం సెంటర్ కు నడుచుకుంటూ వస్తుండగా గుర్తు తెలియన వాహనం వెనుకునుండి వచ్చి ఢీకొనడంతోమృతుడు రెండు కాళ్ళుకు రక్తపు గాయాలు కాగా గోపాలపురం గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకుని వెళ్ళగాడ్యూటి డాక్టర్ పరీక్షించి మృతి చెందినట్లుగా ధ్రువీకరించారు. మృతుని కుమారుడు పిర్యాదు కొవ్వూరి జయంత్ రెడ్డి ఫిర్యాదు మేరకు గోపాలపురం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె సతీష్ కుమార్ కేసు నమోది చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### మహిళ బాలికల రక్షణ కోసం...

# ఏర్పాటు చేయబడిన శక్తి యాప్

**మహిళా భద్రత పై అవగాహన**

**మహిళా భద్రత కోసం టోల్ ఫ్రీ నెంబర్లు 112**

**రాజమహేంద్రవరం ( సిటీ) మార్చి 17సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రత్యేకంగా మహిళ బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేయబడిన శక్తి యాప్ మరియు






మహిళా భద్రత పై అవగాహన మరియు శక్తి యాప్ డౌన్ లోడ్ మహిళలు యొక్క ఆండ్రాయిడ్ ఫోన్లో చేసిన ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ మహిళ పోలీస్ సిబ్బంది ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై అభయ రక్షక దళం మహిళలు, బాలికలు, వృద్ధుల రక్షణ కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాల్లో భాగంగా, శక్తి యాప్ ఉపయోగాలు, సైబర్ నేరాలు, మహిళల భద్రత, ఆత్మరక్షణ పద్ధతుల గురించి అవగాహన కల్పించారు.శక్తి యాప్ ఉపయోగాలు: ఆపదలో ఉన్న మహిళలు ఒక్క క్షణంలో సహాయం పొందగలరు.పోలీసులు తక్షణం స్పందించేలా రూపొందించబడిన అత్యవసర భద్రతా యాప్.ఎస్ ఓ ఎస్ బటన్ నొక్కితే కుటుంబ సభ్యులు,పోలీసులకుసమాచారంఅందుతుంది.ఆన్లైన్ హారాస్‌మెంట్, వేధింపులు, అత్యవసర పరిస్థితులలో ఉపయోగించవచ్చు.మహిళా భద్రత కోసం టోల్ ఫ్రీ నెంబర్లు:112 %-% అత్యవసర సేవలు,1930 %-% సైబర్ నేరాల నివారణ,1098 %-% బాల్య వివాహాల నివారణ,ఏలూరు జిల్లా వాట్సాప్ నెంబర్: 9550351100,భద్రతాచైతన్యంపెంపొందించడానికి తీసుకుంటున్న చర్యలు మహిళల రక్షణ కోసం అభయ పెట్రోలింగ్, అవగాహన శిబిరాలు సైబర్ నేరాలపై అవగాహన, సోషల్ మీడియా మోసాలపై దృశ్య రూపక ప్రదర్శనలు మహిళలు శక్తి యాప్ డౌన్ లోడ్ చేయడం, దాని వినియోగం తెలుసుకోవడంఈ కార్యక్రమాల ద్వారా సమాజంలో మహిళా భద్రతపెంపొందించేందుకు ఏలూరు జిల్లా పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తోంది.మీ భద్రత మా బాధ్యత, మీ రక్షణ మీ హక్కుఅప్రమత్తంగా ఉండండి పోలీసు వారి యొక్క సహాయాన్ని పొందండి.

### పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా

# చలివేంద్రం ప్రారంభం

**ప్రొద్దుటూరు మార్చి 17సూర్య న్యూస్** : పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా వేసవి చలివేంద్రం ప్రారంభం వాసవి క్లబ్ సిరిపురం ఆధ్వర్యంలో తల్లం వెంకట శేషయ్య ఆర్థిక



సహకారంతో స్థానిక పాత బస్టాండ్ గురివి రెడ్డి పెట్రోల్ బంక్ దగ్గరవేసవి చలివేంద్రం ఏర్పాటు చేశారు.చలివేంద్రం దాదాపు రెండున్నర నెల ఉండును.ఈ చలివేంద్రాన్ని ప్రధాన దాత అయిన తల్లం జువెలర్స్ అధినేత తల్లం వెంకట శేషయ్య రిబ్బన్ కటింగ్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు.వాసవి క్లబ్ ప్రెసిడెంట్ గుండా. పద్మనాభయ్య చే త శేషయ్య ని వాసవి క్లబ్ తరఫున ఘనంగా సన్మానించడం జరిగినది. అలాగే స్థలంలో పెట్టుకొనుటకు అనుమతి ఇచ్చిన కొవ్వూరు వరప్రసాద్ రెడ్డి ని వాసవి క్లబ్ రీజియన్ చైర్సన్ సుధాకర్ గుప్తా సన్మానించారు. ప్రెసిడెంట్ గుండా .శపద్మనాభయ్య మాట్లాడుతూ వేసవి కాలం, ఎండల దృష్ట్యా ప్రజలకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించినందుకు దాతకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు నరేంద్ర , డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ వేణుగోపాల్,రీజియన్ చైర్ పర్సన్ సుధాకర్ గుప్తా, పచ్చిపులు నరసింహారావు, ట్రెజరర్ జయం సురేష్ బాబు , బచ్చు. రామారావు, జయం గోపాలకృష్ణయ్య, వనిత క్లబ్ సభ్యులు రాజా, వెంకట వరలక్ష్మి, జోన్ చైర్ పర్సన్ కేతేపల్లి, సుష్మ, వనిత క్లబ్ ప్రెసిడెంట్ చంద్రకళ మరియు వాసవి క్లబ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

### రజిని ట్రస్టు / రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో

# అన్నదాన కార్యక్రమం

**ధర్మవరం మార్చి 17 సూర్య న్యూస్** ధర్మవరం పట్టణం రజిని ట్రస్టు /రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్టు సభ్యులు సహకారంతో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు తాతయ్య మాట్లాడుతూ ట్రస్ట్ సభ్యులు సహకారంతో సహకారంతో అన్నదానం చేయడం జరిగింది అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సురేషు మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు జయప్రకాష్ మాట్లాడుతూ అన్నదానము రక్తదానంచేయాలనుకున్నవాళ్లు9391553146, 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు జయప్రకాష్. సురేష్. తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగట్లో ఆర్ పి ఉద్యోగాలు

**29 మంది ఆదోని ఆర్పీ ఉద్యోగాలు తిరిగి ప్రవేశం ఎప్పుడు**

**గతంలో 15 సంవత్సరాలుగా కష్టపడి విధులు నిర్వహించిన ఆర్పీలు ...ప్రస్తుతం వీరి పరిస్థితి దయనీయమైన స్థితి**

**ఆదోని 17 మార్చ్ సూర్య న్యూస్** ఆదోని పురపాలక మండలంలో ప్రభుత్వానికి మహిళలకు మధ్యలో ఉండి మహిళ జీవన విధానం మెరుగుపడడానికి మెప్మా నుండి మహిళా గ్రూపులకు సంబంధించినటువంటి ఆర్పీలు ఎంతో కష్టపడి గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహించారు, గతంలో తెలుగుదేశం మారి వైసిపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ ఆర్పీ లను తొలగించి వేరే ఆర్పీలను ఒక్క పోస్టుకు 5 లక్షలకు పోస్టును నియామకం చేశారు, ఆర్పి పోస్టులను అంగడిలో అమ్మినట్లుగా అమ్మేశారు అయితే అప్పుడు తొలగించినాటి నుండి ఆర్పీలు ఎటు వెళ్ళాలి వారి పరిస్థితి ఏమిటి గత ఐదు సంవత్సరములుగా వారు కలవని నాయకులు లేరు , చివరికి ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి వారికి న్యాయం జరిగేలా విధుల్లో తీసుకోవాలని లెటర్ కూడా రాశారు, వారికి సంబంధించినటువంటి పీడి ఎండీలు ఏమి చేయలేకపోయారు, నేడు గ్రీవెన్స్ లో సబ్ కలెక్టర్ కలిసి వారి




యొక్క కష్టాలను తెలుపుకున్నారు ఎమ్మ హెచ్ పి ఎస్, ఫౌండర్ ఆదోని ఏ నూర్ అహ్మద్ మాట్లాడుతూ, మహిళలు అభ్యుదయానికి ఏ ప్రభుత్వమైనా సహకారాన్ని అందిస్తుంది కానీ, ఆదోని మెప్మా ద్వారా మహిళలకు చేయూతనిచ్చే విధంగా ఉండాలి కానీ చివరికి మహిళలపై కూడా దారుణంగా రాజకీయాలు ప్రయోగిస్తూ వారి యొక్క జీవితాలను ఆడుకుంటున్నారని ఏకంగా అంగడిలో ఒక ఆర్పి పోస్టుకు ఐదు లక్షలు వసూలు చేశారని వాపోయారు ఇలాంటి రాజకీయ బ్రోకర్లు ఉన్నంతకాలం మహిళలు కనీసం ఇప్పుడైనా కూటం ప్రభుత్వం ఇప్పుడు కూడా టిడిపి భాగమై ఉంది కాబట్టి వీరికి న్యాయం జరిగేలా చూడాలని లేదంటే ప్రత్యేకంగా కర్నూల్ కలెక్టరేట్ ముందు ధర్నా కు సిద్ధం అవుతామని హెచ్చరించారు.